(5) Among the old coins then current were Gandagōpālan Māḍai and Pujabala Māḍai. In the Tiruppālaivanam area it is evident that those gold coins were used in the 12th and 13th centuries, but the names of the then ruling kings after whom the coins were named cannot be stated with any definiteness. However, we may safely assert that these coins were in use during the reign of King Kulōttunga III particularly in the 20th year of his reign. The coin called Ganda Gōpālan Māḍai came into being during the reign of Vijaya Ganda Gōpālan. His reign began in 1250 A.D.[2] The coins named after 'Śree Bhujava' were discovered in Kōḍūr, a village in the Nellore District. It cannot be stated with any certainty whom these coins denote[3].

2. A. R. E. 1920, para 57
3. A. R. E. 1929, part II.



(6) There was a dancing girl called *Sidda Mādeviār* in the Manuma Siddiśvaramudaiya Nāyanār in Nellore. Her sister was called *Panayiāndai* alias *Ganda Gōpāla Mānikkam.* The 'Ganda Gōpāla Manikka Matha' was named after her and erected at Tiruppālaivanam by Ganda Gōpālan.

(7) During the sangam age the coin-tester was called *Vannakkan.* A poet called Vaḍama Vannakkan Bēri Sāttanār belonged to the Sangam Age. That this occupational name continued down to the age of the Cōlas is obvious from two of the stone-inscriptions. During the 16th year of the reign of Vijaya Ganda Gōpāla dēvar, Ārani *Vannakkan* Perambala-k-kūttan Vēttai Alagiyān donated sheep for lighting one temple lamp. In the third year of the rulership of Tirukkālatti dēvar, alias Ganda Gōpāla dēvar, Ārani *Vannakkan* Kāvuḍaiyān *Sūryadēvan* donated lands for Pūja in the temple, according to one stone-inscription. These two stone-inscriptions make it clear that in every town or pērūr, there was one Government official called '*Vannakkan*'.

(8) For the Tiruppālaivanam temple belonging to the Paiyūrkkōttam in Meikkunra Valanādu of Jayankonda Cōla Mandalam, endowments were made by people of Cōla Mandalam, Pāndiya Mandalam, Tirumunaippāḍi Nādu, as well as those who belonged to various Kōttams of the Tondaimandalam. Some of them endowed lands in their own area. Thus there were temple lands belonging to this temple in various villages.

(9) Stone-inscriptions state that lands belonging to this temple were in the following villages: Gñāyiru, Pūvarambi, Tattamañji, Medukkūr which adjoins Kōlūr, is also known as Kēralāntaka Chaturvēdi Mangalam and Alinallūr of the same kōttam.

(10) Some inscriptions reveal that those who gave endowments for the temple lamps also donated the lamp with the stem.

(11) It was the custom in those days for wives to endow lamps to temples as offerings for their own welfare and the welfare of their husbands. According to one stone inscription, the daughters of Amanipākkilān gave 8 old coins for burning lamps as offering for their and their husbands' welfare.

(12) One piece of temple land was known as 'Ālāla Sundara Viḷāgam.' The land was named after Saint Sundarar who was also known as Ālāla Sundarar.

(13) '*Āṇḍār*' is a name given to persons who gathered flowers, washed the floors and drew ornamental designs on them, kept the temple streets (Prākāras) clean, and did other services to the temple. This is revealed by some stone-Inscriptions.[4] There were such Āṇḍārs in Aṉbarkkaḍiyār Maṭha, who did various other services also.

(14) In the Tiruppālaivanam Śiva Temple, there was a Mantapam called Tirukkōṭṭi Manṭapam. This was locked after by the Āṇḍārs who were also, according to the stone-inscriptions, bound to recite the Śaivaite Scriptures. Temples in Śikāḷi, Tirukkārāyil, Tiruvīḷimiḷalai, Tiruvuśāttānam and other places also had Tirukkaikōṭṭi Manṭapams. Therein were safeguarded Śaiva Scriptures. Those who worked were called 'Tamiḻ Viragar', according to stone-inscriptions.[5] From this, it may be appropriately inferred that the Tirukkōṭṭi Manṭapam in Tiruppālaivanam was the same as Tirukkaikōṭṭi Manṭapam.

## NAMES OF PEOPLE OF THAT PERIOD

Sūryadēvar, Nangamahādēviyār (Nangai mahā deviyār), Thiru Ēkāmbamuḍaiyāṉ, Nāṟpatteṉṇāyira[6] Nambi, Siddhamādēviyār, Gaṇḍagōpala Māṇikkam, Ammaiyappaṉ Pārppati Pāgan, Nāṟppattennāyira Vēḷān, Tiruvarangamuḍaiyāṉ, Śridharaṉ, Cōla Mahipālaṉ, Tammusiddi, Nallasiddi, Errasiddi, Tiruchiṟṟambalamudaiyāṉ, Padhumaṉ, Aṟamuḍaiyāṉ, Abayampukkāṉ, Gangamādēvi, *Tilagavāḷnudali*, *Periyan* Tiruccirṟambalamudaiyāṉ, Seḷia Vēlāṉ, Pērambalakkūttaṉ Vēṭṭai Aḷagiāṉ, Tyāga Samudrapallavaraiyaṉ, Svētavanapperumāḷ, Sāmippiḷḷai, Kōvappiḷḷai, *Periyāvlvār* Vāṉavaṉ Viḷupparaiyaṉ, Tiru Ēkambamuḍaiyāṉ, *Sengatirccelvan* are some of the names of the people of this period.

4. 350 of 1919; S. I. I. 7.97.

5. 381 of 1918; 203, 414 of 454 & 1908

6. It is learnt that there were fortyeight thousand S'ivanaḍiyārs in Madurai and were rendering S'ivattoṇḍu (Nambi Tiruviḷaiyāḍal, Prayer 22). 'The fortyeight thousand' was a group name like 'Tillai-three thousand'; 'Tirupperunturai—the three hundred', 'Tiruvākkur—the thousand', 'Tiruvīḷimiḷalai—the five hundred', and these groups of devotees flourished at Cidambaram, Tiruvāṉaikkā, Tiruppūvaṇam and other places and were doing 'S'ivattoṇḍu (Takkayāgapparaṇi, K. 212 & its commentary). The fact that a dancing woman called herself 'Nārpatteṉṇāyira-Māṇikkam' shows the regard and piety she had towards the group. (202 & 214 of 1929-30).



## OLD PLACE-NAMES

A number of villages mentioned in the old stone-inscriptions still retain their old place-names. A list of them is given below :[7]—

| Name of Village | Location in relation to Tiruppalaivanam | Distance from Tiruppalaivanam |
|---|---|---|
| 1. Medūr | West | 1½ miles |
| 2. Perumbēḍu | South | 4 miles |
| 3. Pūvāmi | North-west | 1 mile |

(There was an assembly or Sabha here in those days. Its old name was Pūvarambi).

| | | |
|---|---|---|
| 4. Kōḷūr (Tiruppālaivanm adjoined this village) | North-west | 2½ miles |
| 5. Tattamañji | South-east | 2½ miles |

(There was a Sabha here in those days)

| | | |
|---|---|---|
| 7. Ayanallūr (Its old name is Aḷinallūr) | South-west | 5 miles |
| 8. Iñjur | South-west | 10 miles |
| 9. Perukarumbur | North-west | 4 miles |

7. I visited Tiruppālaivanam, verified and noted these names with the help of the Trustees of the temple.

| Name of Village | Location in relation to Tiruppālaivanam | Distance from Tiruppalaivanam |
|---|---|---|
| (The old name of this viilage is Peruñkurumbūr) | | |
| 10. Neikkuṉṟam | South-west | 15 miles |
| (It was known as Meikkuṉṟam; the stone-inscription refers to Paiyūrkkōṭṭam as located in the vaḷanādu of Meikkuṉṟam). | | |
| 11. Śiṟuvākkam (This was known as *Śiruvarai.*) | South | 7 miles |
| 12. Pērūr, Āvūr, Āmūr, Eyiṉūr, Puduvāyil belong to the Paiyūrkkōṭṭam area. | | |

## TIRUPPĀLAIVANAM TEMPLE OF THE PRESENT DAY

The Śiva temple of this village faces the East; it has a five-tiered tower. A sixteen pillared Maṇṭapam graces the frontage of the temple. There is a temple-tank opposite. It is known as the *Amṛtapuṣkaraṇi*. Red lotuses beautify the tank There is a flower-garden on the eastern side.

The temple covers a long square area. From east to west, the temple wall is 506 feet in length; from south to north, the wall is 550 feet. There are separate temples inside for the God and Goddess, with separate Corridors all-round for perambulation. There is also outside corridor for perambulation of both these temples. The name of the temple God is Pālīśar or Amirteśvara- and the Goddess is called Lōgāmbikai.

The 'Sanctum sanctorum' of the temple resembles the back-side of the elephant (தூங்கானை மாடம்). Inside of the perambulating corridor of the main shrine among the images installed and worshipped are those of Āñjanēyar, the Navagrahas or nine planets and Caṇḍēśvaraṟ. There is a maṇṭapam in the shrine. In the South-west corner is the 'Pālai' tree or the sacred tree of the temple.

The Linga is a natural one, and is of white Colour. Its outer portion looks as if it is covered by the bark of a tree. There is a clevage on the top of this image. The legend of this shrine says: "This was once upon a time covered with a tree. The



elephant of the Cōḷa king was tied to this tree. The elephant suddenly died. The king became angry, and wanted the tree to be cut dwon. Then blood flowed from underneath the tree. The Cōḷa king then made an inspection, and found that a tree covered the Linga and that the top of the Linga was cleft by the blow of the axe. He built the temple around this spot."

Another legend relating to this shrine may briefly be stated: "The gods began to share the nectar of the milk-ocean at this place, and made a Linga out of the nectar. That was why the deity was called Amirtheśvarar." The sandal-paste smeared over the Linga melts. Therefore, it is smeared over the silver plate representing the mark of the sacred ashes. The Lingam is bathed in milk, rose-water, coconut-water, and water.

In a number of villages are to be found lands endowed for the upkeep of this temple. The temple administration is looked after by the Veḷḷālas or Mudaliārs of Paiyūrkkoṭṭam. Worship is conduced thrice a day, and festivals are also celebrated. The mythology or Sthla Purānam of the shrine consisting of 15 chapters is in prose-style. In 1950, a small pamphlet of 16 pages giving an account of the history and legends of the temple, has been published, under orders of the Hindu Religious and Charitable Endowments Department of the Madras Government.

# மலாய் மொழியில் தமிழ் வழக்குச்சொற்கள்

ந. சஞ்சீவி, எம்.ஏ.
தமிழ் விரிவுரையாளர், சென்னைப் பல்கலைக் கழகம்

## 1

மலாய் மொழியில் தமிழ்ச்சொற்கள் மலிந்துள்ளன. இதற்குக் காரணம், அந்த மொழி வழங்கும் நாட்டிற்கும் நமது தாயகத்திற்கும் பல்லாயிரம் ஆண்டுகளாய் நிலவி வந்துள்ள மிக நெருங்கிய அரசியல், பொருளாதார, கலைத் தொடர்புகளே ஆகும். ஆராய்ச்சி அறிஞர்களின் நூல்கள்[1] வாயிலாகத் தெளிவு பெறும் இவ்வுண்மையை நேரில் கண்டு களிக்கும் நற்பேறு யான் மலாய் நாட்டில் மூன்று வாரங்கட்கு மேல் சுற்றுப் பயணம் செய்த போது எனக்குக் கிடைத்தது.

இப்பொழுதும் மலாயாவில் எட்டு லட்சத்திற்கும் மேற்பட்ட தமிழ் மக்கள் வாழ்கிறார்கள். 1957-ஆம் ஆண்டுக் குடியிருப்புக் கணக்குப்படி மலாயாக் கூட்டரசில் மொத்த மக்கள் தொகை 62,76,915. இதில் மலாயர் 43·7%; மலேஷியர் 5·4%; சீனர் 38·6%; இந்தியர் 11% (இவர்களுள் பெரும்பாலோர் தமிழரே); ஐரோப்பியர் 0·2%; யுரேஷியர் 0·2%; மற்றவர்கள் 0·9%. சிங்கப்பூர் அரசின் மொத்த மக்கள் தொகை 14,56,400. இதில் மலாயர் 7·9%; மலேஷியர் 4·5%; சீனர் 77·5%; இந்தியர் 7·6% (இவர்களுள் பெரும்பாலோர் தமிழரே); ஐரோப்பியர் 0·9%; யூரேஷியர் 0·9%; மற்றவர்கள் 0·7%[2] இப்புள்ளி விவ

---

1. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம் (1958)
F. J. Moorhead—A history of Malaya and her neighbours (1957)
Dr. Swami Satyananda—Influence of Indian culture in Malaya & Malaysia (1955) R. V. Winstedt—Malaya and its history முதலியன

2 டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம் பக். 14.

ரங்களிலிருந்து இன்றும் மலாய் நாட்டில் மூன்றாவது பெரிய
இனம் தமிழ் இனமே என்பது தெளிவாகும்.

மலாயர்களே மலாயா நாட்டுப் பழங்குடியினர் அல்லர்.
கி. மு. 2000 ஆண்டளவில் யூனானிலிருந்து (Yunan) வந்து
குடியேறிய அம்மக்கள், காலப் போக்கில் மலாய் மண்ணில்
குடியேறிய பல்வேறு இனத்தவரிடமிருந்து பல்வேறு நாக
ரிக முறைகளையும் கற்றுக்கொண்டார்கள்.

'மலாயா' என்ற பெயரிலேயே தமிழ் மணம் கமழக்
காணலாம். இப்பெயர் அமைந்த காரணத்தை 'மலாயாச்
சரித்திரம்' என்னும் தமிழ் நூலின் ஆசிரியர் டாக்டர் சத்தியா
னந்தா பின் வருமாறு விளக்கியுள்ளார்:[3]

"'மலாயா' என்னும் சொல் ஒரு தமிழ்ப் பதமாகும்.
இந்தப் பெயர் எப்படி உண்டாயிற்று? பழைய காலத்திலே
முதன்முதலாகக் கிழக்கிந்திய நாடுகளுக்கு வந்து ஆங்காங்கே
இராச்சியங்களை நிறுவினவர்கள் தென்னிந்தியாவில் உள்ள
கிழக்குமலைத் தொடரைச் சார்ந்த பிரதேசங்களிலிருந்த தமி
ழர்களே. இவர்கள் மலைப் பிரதேசங்களிலிருந்து வந்தபடியா
லும், மலேஷியா நாடுகளில் மலைகள் நிறைந்திருந்தமையாலும்,
தாங்கள் ஸ்தாபித்த இராச்சியங்களுக்கு 'மலாயா' (மலை)
என்னும் பெயரைச் சூட்டினார்கள். இதினின்றே மலாயா,
மலேஷியா என்னும் சொற்கள் பிறந்தன. முதன்முதல்
மலாயா ஜாதியாருக்கு நாகரிகம் அளித்தவர்கள் தமிழர்களே."

டாக்டர் சத்தியானந்தாவின் கருத்தையே ரோலண்டு
பிராடெல் (Roland Braddell) என்ற மேலை நாட்டு அறிஞ
ரும் வலியுறுத்தியுள்ளார். அவர் கருத்து வருமாறு: "மலாயா
வுலகிற்கு முதன்முதலாக நாகரிகத்தை அளித்தது இந்தி
யாவே. தென்னாட்டுத் தமிழர்களே பழங்காலத்திலேயே இந்
தியாவின் தலைசிறந்த மீகான்களாய் விளங்கினார்கள்".[4]

மாலாயா என்னும் பெயரிலே தமிழ் மணங் கமழ்வதைப்
போன்றே 'சிங்கப்பூர்' என்ற பெயரிலும் செந்தமிழோசை
யைக் கேட்கலாம். சோழர் குடியில் தோன்றிய நீல உத்தமச்

3. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம் பக். 21-2.

4. ,, ,, ,, பக். 28.



சோழன் என்ற வேந்தனே முதன்முதலாக இத்தீவிற்குச்
'சிங்கப்பூர்' என்று பெயரிட்டான் என்பர் ஆராய்ச்சியாளர்.[5]
அதற்குக் காரணம், கி. பி. 1160ல் பிந்தாங் தீவை (Riau
Island) ஆண்டு வந்த நீல உத்தமச் சோழன் ஒரு நாள்
தனது பரிவாரத்துடன் 'இருள்' என்னும் பொருளுடைய
'தூமாஸ்' என்னும் வடசொல்லடியாகப் பிறந்த 'தூமாசிக்'
என்ற பெயருடைய சிங்கப்பூரை அடைந்தான். சிங்கப்பூர்
நதிமுகத் துவாரத்தில் இறங்கிய அவ்வேந்தனும் அவன் பரி
வாரத்தாரும் சிங்கம் போன்ற ஒரு விலங்கைக் கண்டனர்.
அதனால் 'தூமாசிக்'கைச் 'சிங்கப்பூர்' என வழங்கலாயினர்.
இச்செய்தி பழைய மலாய் வரலாற்றிலும் காணப்படுகிறது.

கி. பி. முதல் நூற்றாண்டு முதற்கொண்டே மலேயாவுக்
கும் தமிழகத்திற்கும் இடையே நிலவி வந்த பல துறைத்
தொடர்புகள் மலாயாவில் கண்டறியப்பட்டுள்ள கல்வெட்
டுக்களாலும் கற்கோயில்களாலும் வேறு பல புதை பொருள்
களாலும் விளக்கமுறுவது போன்றே மலாயா மக்களின்
பழக்க வழக்கங்களாலும் மொழியாலும் உறுதி பெறுகின்
றன. மலாயா நாட்டுப் பெரிய மன்னர் முதல் எளிய குடியா
னவன் வரை அனைவரும் தமிழகம் வழியாகச் சென்ற
இந்திய (பிற்காலத்தில் இஸ்லாமிய) சமயக் கோட்பாடுகட்கும்
சடங்குகட்கும் நம்பிக்கைகட்கும் எவ்வாறு இலக்காகியுள்ள
னர் என்பதை மேலை நாட்டு ஆராய்ச்சி அறிஞர் நூல்களே
விரிவாய் விளக்குகின்றன. சான்றாக 'மலாயா நாடும் அதன்
வரலாறும்' என்ற தலைப்பில் சர். ரிச்சர்டு வின்ஸ்டெட்டு என்ப
வர் வரைந்துள்ள ஆங்கில நூலின் மூன்றாவது இயலைச் சிறப்
பாகக் குறிப்பிடலாம்.[6] இந்த இயலில் அறிஞர் ரிச்சர்டு
வின்ஸ்டெட்டு அரிதின் ஆராய்ந்து கூறும் கருத்துக்களின்
சாறாக அவர் எழுதியுள்ள பின் வரும் வாசகங்களைக் கூற
லாம்:

"இந்தியாவே மலாயா மக்களின் உலகியல் வாழ்க்கை
யிலும் ஆன்மிக வாழ்க்கையிலும் 19-ஆம் நூற்றாண்டு வரை
மிகுந்த செல்வாக்கைச் செலுத்தியுள்ளது. அதன் விளைவாக

5. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம், பக். 32, 77.

6. Sir Richard Winstedt—Malaya and its history.—pp. 24-32.

எழுத்து, சமயம், அரசியல் முறை, சட்டம், சோதிடம், மருத்து
வம், இலக்கியம், சிற்பம், உலோக வேலை, பட்டு நெசவு ஆகிய
துறைகள் அனைத்திலும் மலாயா மக்கள் இந்தியாவிற்கே
பெரிதும் கடமைப்பட்டுள்ளனர்.” இவ்வுண்மையை ஆங்கில
மொழியில் உள்ள சிறந்த கலைக்களஞ்சியமாகிய ‘என்சைக்
கிளோபீடியா பிரட்டானிக்கா’வும் தடையின்றி ஏற்றுக்
கொள்கிறது.[7] மலாயா மொழியின் தலைசிறந்த நூலை எழுதிய
வரே தமிழ் இரத்தத் தொடர்புடையவராய் இருக்கக் காண
கிறோம்.[8]

இவ்வாறு பெருங்கடலாலும் பிரிக்க முடியாத வகையில்
மலாயா மக்கள் வாழ்க்கையில் தமிழின் செல்வாக்குப் பல்லாற்
றானும் ஊடுருவி இருந்தமையால், அம்மக்களின் மொழியில்
தமிழ்ச் சொற்கள் மிகப் பலவாக இடம் பெற்றிருத்தல்
இயற்கை. மலாயாச் சரித்திரத்தை ஆராய்ந்து தமிழ் மொழி
யில் எழுதியுள்ள டாக்டர்-சுவாமி சத்தியானந்தா தமது
நூலின் இறுதியில் ‘மலாய் மொழியில் சாதாரணமாக வழங்
கப்படும் சில இந்திய வார்த்தைகள்’ பட்டியல் ஒன்றைத்
தந்துள்ளார். இருநூற்றொன்பது (209) சொற்கள் அடங்கி
யுள்ள அப்பட்டியலிலிருந்து எடுக்கப்பெற்ற இலக்கிய வழக்
கிலும், பேச்சு வழக்கிலும் தமிழில் வழங்கும் சொற்கள் சிலவற்
றின் அகர வரிசை வருமாறு :

## 2

| வரிசை எண் | மலாய் | பொருள் | தமிழில் வழங்கும் சொல் |
|---|---|---|---|
| 1 | ஆகம | சமயம் | ஆகமம் |
| 2 | ஆங்ஸோக | அசோகப் பூ | அசோகம் |
| 3 | ஆநியாய | அநியாயம் | அநியாயம் |
| 4 | கப்பல் | கப்பல் | கப்பல் |
| 5 | கபால | தலை, தலைவன் | கபாலம் |
| 6 | கட்டில் | கட்டில் | கட்டில் |
| 7 | கர்த்தாஸ் | கடுதாசி | கடுதாசி |

7. Encyclopaedia Britannica (1953)—Vol. 14.

8. Sir Richard Winstedt—Malaya and its history—p. 21.



| வரிசை எண் | மலாய் | பொருள் | தமிழில் வழங்கும் சொல் |
|---|---|---|---|
| 8 | கருடன் | கருடன் | கருடன் |
| 9 | கல்தை | கழுதை | கழுதை |
| 10 | காக | காகம் | காகம் |
| 11 | காரன | காரணத்தால் | காரணம் |
| 12 | கால | காலம் | காலம் |
| 13 | கிடே | கடை | கடை |
| 14 | குடா | குதிரை | குதிரை |
| 15 | கும்குமா | குங்குமம் | குங்குமம் |
| 16 | கும்புல் | கும்பல், குவியல், கூடுதல் | கும்பல் |
| 17 | குரு | குரு | குரு |
| 18 | குன | குணம், தன்மை | குணம் |
| 19 | கொலம் | குளம் | குளம் |
| 20 | கோட்டா | கோட்டை | கோட்டை |
| 21 | ச்செரிதா | சரித்திரம் | சரித்திரம் |
| 22 | சந்தான | சந்தனம் | சந்தனம் |
| 23 | சம்பக | சண்பகப் பூ | சம்பகம் |
| 24 | சிங்க | சிங்கம் | சிங்கம் |
| 25 | சிங்காஹஸன | சிங்காசனம் | சிங்காதனம்<br>சிம்மாசனம் |
| 26 | தத்கால | தற்காலம் | தற்காலம் |
| 27 | தாலி | கயிறு | தாலி |
| 28 | தேவ | தெய்வம் | தெய்வம் |
| 29 | தேவதா | தேவதை | தேவதை |
| 30 | தேவீ | தேவி | தேவி |
| 31 | துஸ்ட | துஷ்டன் | துஷ்டன் |
| 32 | தூக்க | துக்கம் | துக்கம் |
| 33 | தூப | தூபம் | தூபம் |
| 34 | நாடி | நாடி | நாடி |
| 35 | நீல | நீலம் | நீலம் |
| 36 | நெக்ரி | நகரம் | நகர் (நகரம்) |
| 37 | பக்தி | பக்தி | பக்தி |
| 38 | பட்டாணி | பத்தினி | பத்தினி |
| 39 | பர்த்தன மந்திரி | பிரதான மந்திரி | பிரதான மந்திரி |
| 40 | பாக்கி | மீதி | பாக்கி |

| வரிசை எண் | மலாய் | பொருள் | தமிழில் வழங்கும் சொல் |
|---|---|---|---|
| 41 | பாண்டே | பண்டிதன் (அறிஞன்) | பண்டிதன் |
| 42 | பாத | (கால்) பாதம் | பாதம் |
| 43 | பெட்டீ | பெட்டி | பெட்டி |
| 44 | பெர்மஸுரி | அரசி | பரமேஸ்வரி |
| 45 | பூங்கா | பூ | பூ |
| 46 | புத்திரா | இளவரசன் | புத்திரன் (மகன்) |
| 47 | புத்திரீ | இளவரசி | புத்திரி (மகள்) |
| 48 | பூமி | பூமி | பூமி |
| 49 | பூஜி, பூஜா | வணக்கம் | பூசை (பூஜை) |
| 50 | மம்பெலம் | மாம்பழம் | மாம்பழம் |
| 51 | மந்திரா | மந்திரம் | மந்திரம் |
| 52 | மானிக்கம் | மாணிக்கம் | மாணிக்கம் |
| 53 | மீசா | மீசை | மீசை |
| 54 | முத்தியா | முத்து | முத்து |
| 55 | முதல் | பணமுதல் | முதல் |
| 56 | மெம்பிலை | மாப்பிள்ளை | மாப்பிள்ளை |
| 57 | மெலிகை | அரசமாளிகை | மாளிகை |
| 58 | ரொட்டி | ரொட்டி | ரொட்டி |
| 59 | லவங் | இலவங்கம் | இலவங்கம் |
| 60 | லாப | இலாபம் | இலாபம் |
| 61 | வர்ன | நிறம் | வர்ணம் |
| 62 | வாதே | கொலைப் பிசாசு | வதை (கொலை) |
| 63 | விநாஸ | அழிவு | விநாசம் |
| 64 | ஸக்தி | சக்தி | சக்தி |
| 65 | ஸக்ஷி | சாட்சி | சாட்சி |
| 66 | ஸுக | மகிழ்ச்சி ; விருப்பம் | சுகம் |

— :: —

# KANNADA AND TELUGU LITERATURES A COMPARATIVE STUDY

## INTRODUCTION

BY

**N. VENKATA RAO** M. A.

Reader in Telugu. University of Madras.

The intimate connection of Kannada and Telugu Literatures especially in the period from 10th to 13th centuries has not yet been sufficiently worked out by the scholars. An attempt has been made by me in this direction in my work, entitled "The Lives of Telugu Poets" from earliest times to 1250 A.D. (Madras University Telugu series No. 13, Published in 1953, Second Edition 1956). By a comparative study of the literatures in these periods, I was able to throw some light on old Kannada poets about whom information is not available. I was able to supplement and complement some information given already in the Kannada Lives of Poets: First part. (1924) In Telugu, I succeeded in drawing the attention of Telugu scholars to the existence of Jain Literature in Telugu, before Nannaya Bhatta (1050 A.D.) who is considered to be the first great poet. In this study some further investigations in this line are placed before the scholars

Regarding Jain Literature, we have got in Telugu the Jinendra Puranamu of Padma Kavi and Adipuranamu of Sarvadeva, both of whom are identified with Pampa and Ponna of Ratnatraya fame. Though the works are not available, one verse from Jinendra Puranamu and two from Adipuranamu were quoted in an anthology written about 1550 A.D. known as Prabandha-Ratnakaram It is surmised therefore that the works though written about 940 A D -950 A.D. were in vogue till the 16th

century. The poetry is also of high order, and even the two verses from Adipurana quoted in the anthology are imitated by no less a poet than Tikkana, the Kavi-Brahma in Telugu.

Gajankusa is another poet who is known hitherto as a Kannada poet. But in Telugu, we have a reference to Gajankusa, as a Telugu poet in the first anthology in Telugu known as "Sakala-niti-Sammatamu" compiled about 1430 A D. His date is also fixed by me as 945 A.D., as the poet is mentioned in the Solotgi Pillar inscription of Rastrakuta king Krishna the Third (939-965) His real name is Narayana and his title is Gajankusa. He is styled as Rajavidyaparaga and Kavimukha. In the inscription, it is stated that Gajankusa belonged to Vajasaneya Kanvasakha. Late Narasimhachariar thought that both are different sakhas, and as such this identity of Narayana with Gajankusa is incorrect. But Telugu Yagynavalki Charitra clearly states that both are same and hence the identification is correct.

The following work in both Telugu-Kannada literatures will prove their intimate relationship.

### CHAMPU KAVYA

| | Kannada | Telugu |
|---|---|---|
| 1. | Pampa- Pampa Bharata or Vikramarjuna Vijayamu 941 A D. | Nannaya: Mahabharata, Adi, Sabha and a portion of Aranyaparva: 1050 A. D. |
| 2. | Adipurana: Pampa | Sarvadeva: about 960 A. D. (quoted in anthology) |
| 3. | Gunavarma's Sudrakamu 900 A.D | Sudrakaraja Charita: 1100 A D. (quoted iu Lakshana granthas) |
| 4. | Abhinava Pampa alias Nagachandra 1105 A.D. Pampa Ramayana | Bhaskara Ramayana of Mantr Bhaskara 1220 A.D. |



| | Kannada | Telugu |
|---|---|---|
| 5. | Nagavarma: Kadambari: 984 A.D. | Kadambari by Ketana: (quoted in Lakshana grandhas) |
| 6. | Durgasimha's Panchatantra: 1025 A.D. | Panchatantramu- written about 1230 A.D. No less than 160 verses were quoted in the anthology of 1330 A.D. |
| 7. | Abhinava Dasa Kumaracharitra | Abhinava Dandi: Ketana Dasakumara Charitra. |

### SATAKAS

| | | |
|---|---|---|
| 1. | Chandra-chudamani Sataka: -Nagavarma 1079 A.D. | 1160 A.D.; Srigiri Mallikarjuna Sataka of Mailikarjuna. Panditaradhya |
| 2. | Hariswara's Pampa Sataka: 1165 A.D. | 1220 A.D. Palkuriki Somana's Vrishadhipa Sataka and Annamayya's Sarveswara Sataka 1242 A.D. |

### PROSODY

| | |
|---|---|
| Nagavarma's Chandombudhi 984: A. D. | 1100 A.D.: Malliya Rechana Kavijanasrayamu. |

### GRAMMAR

| | |
|---|---|
| Karnatabhasha Bhushanamu of Nagavarma II: 1145 A.D. | 1250 A.D. Ketana: Andhrabhasha Bhushanamu |

### SCIENTIFIC WORKS

| | |
|---|---|
| Rajaditya Ganita 1090 A.D. | Pavuluri Mallana Ganita 1145 A.D. |
| Kirti Varma: Go-vaidya 1100 A.D. | Narana Mantri: Pasu-vaidya 1300 A.D. |

| Kannada | Telugu |
|---|---|
| Rattikavi . 1300 A.D. Rattarmata | Sasyananda . 1356 A.D. Donayamatya |
| Abhinava Chandra : Aswasastra 1400 A.D. | Manumanchi Bhattaraka Aswasastra 1460 A.D. |

In the above works, not only the names, but in many cases even the words, phrases and lines of verses are common, to both works.

1. Nannaya's Bharata closely follows Pampa Bharata in matter of diction.
2. Kavijanasrayamu and Ganitamu : Contain paralell verses

All the Telugu poets of the early period are poets both in Telugu and Kannada. Narayana Bhatta, the contemporary of Nannaya Bhatta is a poet in Kannada as known from the inscription (Nandampudi Grant of Raja Raja 1053 A.D.). The great Saivaite preceptor Panditaradhya wrote Sivatattwasaramu both in Kannada and Telugu and Palkuriki Somanatha, the well-known apostle of Virasaivism is already known to the Kannada literary world as having sponsored the Kannada Virasaiva literature.

Thus an intense and systematic study of both Kannada and Telugu literatures, as stated above will yield fruitful results regarding the evolution of literary types and literary traditions.

I appeal to both Kannada and Telugu scholars to work up this important aspect and revive the age long connections.

The culture of the Telugu, Kannada and Tamil speaking peoples had undoubtedly many common features in earlier times and study of this nature will, one may hope, strengthen the bonds of friendship and mutual understanding between the various linguistic groups of South India.

In conclusion, I have to thank my esteemed colleague Prof. Mariappa Bhat for the kind and valuable suggestions made in connection with this study.

# వ్యాకరణములు – కవిప్రయోగ సరళి

N. VENKATA RAO, M. A.,
(Head of the Telugu Department.)

## "ఆలు" ప్రత్యయ చరిత్రము

తెలుఁగు భాషలో సంస్కృత పదములతోను, తద్భవదేశ్య పదములతోను, "ఆలు" అను పదము సమసించిన సమాసములు మనకు నందల కొలఁదిగా లభ్యమగుచున్నవి. అందును ముఖ్యముగా తద్భవదేశ్యములకన్న, తత్సమపదములతో సమాసగతములైనవి హెచ్చుగాఁ గాన్పించుచున్నవి. తెలుఁగు వ్యాకరణ గ్రంథములలో "ఆలు" తోఁ గూడిన సమాసములు, కర్మధారయ సమాసముల క్రింద పరిగణితములై, సంధి పరిచ్ఛేదమున, నిరూపితములైనవి. ఆ వ్యాకరణములలో ప్రధానమైన బాలవ్యాకరణమునకు వ్యాఖ్యలు, బృహద్వ్యాఖ్యలు బయలుదేఱినవి. కాని వీని యన్నింటియందును సూత్రరచనమును, సూత్రార్థములను సంస్కృత వ్యాకరణ పద్ధతుల ననుసరించి సమన్వయముచేయు ప్రక్రియ తప్ప వేఱొక విశేషము కానరాదు. ఉపలబ్ధములైన కవిప్రయోగముల నాధారముగా, వీని తత్త్వమును విశదీకరించు ప్రయత్నములు జరుగలేదు. పరిస్థితులిట్లుండగా, ద్రావిడభాషా వాదప్రతిపాదకులగు భాషా విమర్శకులు మన వ్యాకరణమునందలి విషయములను, భాషాతత్త్వశాస్త్ర దృష్టితో పరిశీలించి, వాని నొక నూతన మార్గమున సమన్వయించుటకుఁ బూనుకొనిరి. కాని వారు, కేవలము, కాల్డువెల్లు దొరవారు రచించిన ద్రావిడభాషా సామ్యవ్యాకరణము ననుసరించి రచియించుటచేతను, అందలి యప సిద్ధాంతములను యథాతథముగ ననువదించి, మన భాషాసంప్రదాయములను విస్మరించుటచేతను, నవి ప్రామాణికత్వమును బడయఁజాలక పోయినవి. అయినను సత్యాన్వేషణకు నీ రెండు పథకములును నుపాదేయములే. ప్రాచీన నవీన పద్ధతులయందలి విషయముల నెట్లు సమీచీనముగా సమన్వయింపగలమో, ఆ ప్రక్రియను, సంధి పరిచ్ఛేదమున 'ఆలు' శబ్దగత సమాసముల చరిత్ర మూలముగా తెలిపెదను.

సంస్కృత తద్భవ దేశ్య పదములతో నాలు శబ్దము సమసించునపుడా సమాసము లీ క్రింది రూపముల నందుచున్నవి.

1. పేదరాలు
2. ధీరురాలు
3. ఈలువుటాలు
4. మగనాలు
5. వెలయాలు
6. ఇల్లాలు
7. పెద్దాలు

పై రూపములలో (1) పేదరాలు, (2) ధీరురాలు అను సమాసములలో ర కారము ప్రచురముగా, కవిప్రయోగములందు కన్పట్టుటచేత మన వ్యాకరణములలో నదియే ప్రధానముగా విధింపఁ బడినది. కాని, పైని చూపిన రూపములలోని యాగమములను, సంధిని పరిశీలింప నిట్లేర్పడును.

| | | | | |
|---|---|---|---|---|
| 1. పేదరాలు | = | రు + ఆలు | | ర్వాగమము |
| 2. ధీరురాలు | = | రాలు | | రాగమము |
| 3. ఈలువుటాలు | = | | | టుగాగమము |
| 4. మగనాలు | = | | | నగాగమము |
| 5. వెలయాలు | = | | | యడాగమము |
| 6. ఇల్లాలు | = | | | ఉత్వసంధి |
| 7. పెద్దాలు | = | | | అత్వ సంధి |

వీనిలో ప్రధానముగ నున్న ర్వాగమము, రాగమమును గూర్చి బాలవ్యాకరణములో నిచ్చిన దానిని పరిశీలింతము.

ఇంకను, గట్టివాలు, ఏరాలు, ప్రోయాలు అను పదములనుగూర్చి యిందు చర్చింపఁబడి యున్నది.

బాలవ్యాకరణము సంధిపరిచ్ఛేదము - సూత్రములు ౩౦, ౩౧.
" పేదాది శబ్దంబుల కాలు శబ్దంబు పరంబగునపుడు కర్మధారయంబునందు



రుగాగమంబగు. పేద + ఆలు = పేదరాలు ; బీద + ఆలు = బీదరాలు ; పేద, బీద, ముద్ద, బాలెంత, కొమ, జవ, అయిదువ, మనుమ, గొడ్డు ఇట్టివి పేదాదులు. ఇందు జవ్వని శబ్దంబునకు జవాదేశంబని యెఱుంగునది ఏకాంతమునందు నున్న జవరాండ్రనని ప్రయోగము."

కర్మధారయంబునందు దత్సమంబుల కాలు శబ్దము పరంబగు నపు పు
త్త్వంబున కుత్త్వంబును రుగాగమంబునగు

ధీర + ఆలు = ధీరురాలు, గుణవంత + ఆలు = గుణవంతురాలు

ఇచట వృత్తియం దాలు శబ్దము స్త్రీమాత్ర పరము.

సూరి యీ రెండు సూత్రములలో నొకటి యాచ్ఛికపదములకు, నింకొకటి తత్సమ పదములకు సంబంధింపఁజేసి యున్నాఁడు. ఇందు మొదటి సూత్రమున నాచ్ఛికపద విషయమున నచ్చట సమసించిన పదములు రెండును - పేద + ఆలు మొదలగునవి యచ్చ తెలుఁగుపదములే కావున నా పట్టున మనకు సందేహము కలుగదు. కాని రెండవ సూత్రమున, మొదటిపదము తత్సమ మగుటచేతను, రెండవదియగు 'ఆలు' తెలుఁగుపద మగుటచేతను నిచ్చట నిది వైరిసమాసమను శంక గలిగింపక పోదు. కాని సూరియే,

" సామానాధి కరణ్యేషూ దన్తానామ్
టుగాగమోఽచి స్యాత్ ".

అను ఆంధ్రశబ్ద చింతామణి సంధి ౧౦ కారిక ననుసరించి " సామానాధి కరణ్యేషు " అను వాక్యమునకు సరిగ " కర్మధారయంబులయందు " అని బహువచనము నుపయోగించియున్నాడు. [1]సామానాధికరణమున,

1. ఈ సందర్భమున వ్యాకరణ సంహితా సర్వస్వము రెండవ సంపుటము (పుట 1181) నందిట్లుగలదు. "చౌదళాబ్జంబు, ముల్లోక వంద్య, ముల్లోక సుతుఁడు-ముల్లోక నాథుని-సిరి మహాదేవాదిసురలు-మున్నగువానిలోని 'చౌ, సిరి' మున్నగునవి, చతుర్, శ్రీ మున్నగువాని వికృతిరూపములు. మూఁడు అనునది దేశ్యము. ఇవి సాధ్యసమానాధికరణ సమాసగతములై సిద్ధసమాస పూర్వావయముతో నన్వయించుచున్నవి. కాన వైరి పద దోషమునకుఁ బ్రసక్తిలేదు. ఇట్టివి సాధువులే యని నిర్ణయించు నేకదేశాన్వయ విషయ మీపఱకు వివరింపఁబడెను."

సంస్కృతాంధ్రపద మిశ్రమమున దోషము లేదు. కావున పై రెండవ సూత్రమున తత్సమాంధ్రశబ్ద మిశ్రణమున దోషము లేదు. వీనికి ముందు గల ౨౮, ౨౯ సూత్రములలో 'కర్మధారయంబునందు......టుగామము' అను సూత్రమున్నది గాన, అది సామానాధికరణమునకు పర్యాయము గాన, ౩౧ సూత్రము నుండి యీ సామానాధికరణము అను వృత్తిగా వచ్చినదని గ్రహింపవలెను.

పేదాది శబ్దములు మగాదులలోనివి గాన వానికి రుగాగము (రుక్ + ఆగమము) విధించి, పేదరు + అలుకాగా, ఉత్తున కచ్చు పరంబగు నపుడు సంధి నిత్యముగాన పేదరాలు అని దీనిని సూరి సాధించియున్నాఁడు.

[1]పేదబీదలకు ప్రత్యేకముగ విశేష్య విశేషణములలో ప్రయోగములు గలవు.

చెవిపేద— వినుటయందు దరిద్రుఁడు, మంచిమాటలు వినలేనివాఁడు —
చాడిమాటలు వినువాఁడు.

---

కాని పై "ధీరురాలు" అను సమాసము, సమానాధికరణమే యైనను, అందు ముందాదాహరించిన రీతిని "అలు" అను దేశ్యపదము, సమాస పూర్వావయముతో సమన్వింపక, ఉత్తరావయముగా నున్నది. దీనిని బట్టియే గాఁబోలు సంహితా సర్వస్వము మొదటి సంపుటమున 357 పుటలో "ధీరురాలు వింతైన మిశ్రసమాసము" అని వ్రాసి సూత్రారంభ సామర్థ్యముననే యిట్టి యసాధారణమగు మిశ్రసమాసము సాధువగుచున్నది" అని వ్రాయఁబడియున్నది. దీనిని గూర్చి వెనుక చర్చించెదను. తొలుత దేశిపదములగు పేదాది శబ్దములనుగూర్చి చర్చించెదను.

1. పేదరాలనకు అర్థము దరిద్రయని ఆంధ్రభాషావర్ణమున నిట్లు గలదు.
పేదరాలనంగ దరిద్ర వెలయు ౨. ౧౧౬
మనలో "పేదరాశి పెద్దమ్మ" అని వాడుక కలదు.
ఇది "పేదరాలి పెద్దమ్మ" అనురూపముతో శుకసప్తతిలో నీక్రిందిపద్యమున గలదు.

క. ఆరూఢి యశోద యనం
బేరుపడిన పేదరాలి పెద్దమ గృహముం
జేరంజన యా యవ్వయు
రారమ్మని ప్రియమొనర్పఁ బ్రముదితుఁ డగుచున్ — ౨. ౨౩.



వ. అవశ్యంబు రాజులు చెవిపేదలని పలికి ...... (వేం. పంచ ౧. ౫౩౫)
కూటిబీద — పాండురంగ మాహాత్మ్యము. ౩. ౫౮.

పై ప్రయోగములవలన, చిన్నయసూరి విశేష్యములగు పేద, బీద శబ్దములను విశేషణములుగానే భావించి సూత్రించియుండెననుట స్పష్టము. అట్లు కానిచో కర్మధారయ సమాస పరిగణనము కుదురదు గదా!

## ముద్దరాలు

ఈ శబ్దము ముగ్ధాశబ్ద తద్భవమని భాషావిమర్శకులు వ్రాసియున్నారు. (ఆం. వ్యా. సం. స. 368-వ పుట) కాని యిది ముగ్ధాశబ్ద భవము 'ముగుద' కాని 'ముద్ద' కాదని యాంధ్రభాషా భూషణమును (9. ప) ఆంధ్రకౌముదియును (26. పా) చెప్పుచున్నవి.

ముద్దరాలు అనునది 'ముద్రా' అను శబ్దమునుండి యేర్పడినది. ముద్రాశబ్దము తద్భవమున ముద్దర—ముద్ద అయినది. దానిపై 'రాలు' చేరినది. "ముద్దర, ముద్దరగా నుండగానే ముగ్గురుపిల్లల తల్లి యైనద"ని సామెత. ఇది 'ముద్రారోహణము' అను ప్రాచీన సంప్రదాయముతో సంబంధించినది. నన్నెచోడుఁడు పార్వతికి ముద్రారోహణము చేయించి యున్నాఁడు. చూడుఁడు. (కుమారసంభవము — 6 - 58)

సంస్కృతమున, ధీరా అను ఆకారాంత శబ్దమునకు 'ధీర' అను హ్రస్వరూపమును గలదు. ధీర స్త్రీలింగముగావున చిన్నయసూరి దానికి ఉత్త్వము విధించి, ధీర + ఉ = ధీరు కాఁగా, దానిపై రుగాగమము విధించి, ధీరు + రు కాఁగా దానిపై అలు చేర్చి - ధీరు + రు + అలు = ధీరురాలు అని యీ రూపములను సాధించినాఁడు.

చిన్నయసూరి 'రు' గాగమము విధించుటకు నప్పకవీయమునందలి యీ క్రింది యతి విశేషమాధారముగా నోపును.

## రాగమ సంధివళులు

తే. ఆలను పదంబు మొదలను - రాగమంబు
వచ్చు సంధికి నుభయంబు - వళికిఁ జెల్లు
నతివజవరాలు చాలెంత - రాలు, ముద్ద
రాలు, ధర్మాత్మురాలన - రాక్షసారి !

మనుచరిత్రము నందు,

ఉ. ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేఁడెద భూసురేంద్ర ! యే
కాంతమునందు నున్న జవరాండ్ర నెపంబిడి పల్కరించులాగు

చారుదేష్ణ చరిత్రమునందు.

క. ఈలలన వేలుపుం జవ
రాలో ? యచ్చరయొ ? కిన్న - ర వధూమణియో ?
(3. అ. 215, 216, 217 పద్యములు.)

పై దానినిబట్టి జవరాలు మొదలగు శబ్దములలోనున్న ర కారమునకు నచ్చునకు హల్లునకుఁగూడ యతి చెల్లునని స్పష్టమగు చున్నది. కాని చిన్నయసూరి మతము ననుసరించి, వానిలో నచ్చునకే గాని హల్లునకు యతి వేయుట కుదురదు. మఱియు సూరియిచ్చిన "జవరాండ్ర నెపంబిడి" అను మనుచరిత్రపద్యము నప్పకవి యంతకుముందే యిచ్చియున్నాఁడు. ఈ యుదాహరణమునే చిన్నయసూరికూడ గ్రహించుటచేత నీ సందర్భమున నప్పకవి ననుసరించియే తనకు కావలసిన విషయమును సూరి సూత్రించెనని మనము తెలిసికొనవచ్చును.

అప్పకవి పై రాగమసంధివళిని చెప్పుట కాధారమేమో చూతము.

కావ్యాలంకార చూడామణిలో దేశీయవళి నిరూపణమున,

క. "కడరాలుం జవరాలును
జడుఁ డొక్కండొకఁడనంగఁ జనునుడువుల న
చ్చిడుటయె తగు వడి హల్లును
వడిసేయుదురంద్రు కవులు వలసిన చోటన్".

అని యీ సంధి విషయము ప్రస్తావింపఁబడినది.



ముద్రిత గ్రంథమున నున్న "కడలాలు - ఒక్కండు - ఒకఁడు" అను పాఠములపపాఠములని యెఱుఁగునది.
ఒకఁడు అనుచో నర్థమే పొసగదు. (వేదము వారి ముద్రణము)

విన్నకోట పెద్దన మతము ననుసరించి, కడరాలు, జవరాలు, మొదలగు వానిలో యతి సందర్భమున అచ్చుతోనుండుటయే సరియని స్పష్టమగు చున్నది. అనఁగా 'జవరాలు' రూపము జవ + రు + అని అచ్చుతో యతి యున్నప్పుడును నుండునని మనము గ్రహింపవలెను.

అప్పకవి యొకే ప్రయోగమును చూపెను గాని 'రాలు' [1]శబ్దములోని హల్లును నిర్ధారించుటకు నింకను మఱి కొన్నింటినిఁ జూపెదను.

౧. జోగురాలి నన్ను నంట రాకుమన్న ప్రబోధ చంద్రోదయము ౩. ౪౯
౨. రాణి చనుదెంచె జంగముదురాలి కరణి - పద్య బసవపురాణము.
౩. రాజనిభాననా! సరసురాలవు జబ్బుగనల్లినావదేమే జవ!
(రంగాజమ్మ చాటువులు)
౪. రమణి ! నీవు ప్రసన్నురాలవు గమ్ము —
(వరదరాజు - ద్విపదరామాయణము అయోధ్యా కాండము)
౫. రమణిరో సామంతురాలను కాను — విశ్వనాథ త్రిశతి.

ఈ సందర్భమున నింకొక విషయము పరిశీలింపవలసియున్నది. అప్పకవి వీనికి రాగమ సంధివళులని 'రాగమము' నిర్దేశింపఁగా, చిన్నయసూరి దీనికి 'రు గాగమము' విధించియున్నాఁడు. విన్నకోట పెద్దనయు నప్పకవియు చెప్పిన రీతిని రా + ఆగమము = రాగమము రాఁగా, జవరాలు

1. పై పద్యమున "కడరాలు" అనునది పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్ర దీక్షాప్రకరణమున సూరసానమ్మ కథలోఁ బ్రయుక్తమైనది. కాని యతిస్థానమున లేదు. "వలవగా కడరాలి వర్తనమొప్పు" దీక్షా. పొరట. ౯౩.

శబ్దములో జవశబ్దముపై 'రాలు' అనునదే ఆగమముగా వచ్చినదని చెప్పవలెను.

పై యిరువురిలో పెద్దనకుఁ గూడపూర్వుఁడగు కేతన (క్రీ.శ. 1250) తన యాంధ్రభాషాభూషణమున నీ సందర్భమున నిట్లు సూత్రించి యున్నాఁడు.

క. ఆలికి రాలగు దిగువ గు
ణాలి నిలిపి పలుకుచోట ననువగుచెట గో
ౘ్రాలు జవరాలు పాతకు
రాలు గెడపురాలు ముద్దరాలనఁ జనుటన్ - 167. ప.

కేతన మతమున నిచ్చట 'రాలు' అని రాగమమే యనుటలో విప్రతిపత్తి లేదు.

పై యుదాహృతులలో గోౘ్రాలు, జవరాలు, గెడపురాలు, ముద్దరాలు - ఇది యాచ్ఛికములు. పాతకురాలు - ఇది తత్సమ శబ్దముపై 'ఆలు' చేరినది.

ఈ పదములలో కొన్ని నిఘంటువులలో చేరలేదు.

కెడపురాలు = దుష్టురాలు - ఇది లేదు.

గోౘ్రాలు = నిఘంటువులలో పేర్కొనఁబడిన ప్రయోగము లన్నింటిలో పై భాషాభూషణ ప్రయోగము ప్రాచీనము.

కాని గొడ్డురాలు అను పదము కన్న వ్యవహారములోనున్న 'గోౘ్రాలి' పదమే కవి ప్రయోగములలో విశేషముగా నున్నది. "గొడ్డురాలు" అను రూపమునకు 17-వ శతాబ్ది యందు మాత్రమే ప్రయోగములు గన్పట్టు చున్నవి.

పాతకురాలు - ఇదియు నిఘంటువుల కెక్కలేదు.

ముద్దరాలు - దీనికిని ప్రాచీన తరప్రయోగము కలదు.



క. ఆలవు, బాలవు, గడుఁగోమ
రాలవుగోమలివి ముద్దరాలవు, (కు. సం. 6.15)

గణపవరపు వేంకటకవి, ఆంధ్రకౌముదియందును 'రాలు' ప్రత్యయమునే విధించియున్నాఁడు.

సీ. "తెలుఁగున నొక కొన్ని స్త్రీ ప్రత్యయంబులు
తెలియఁ జెప్పెద సత్కవులు వినుండు
మొదలను గుణపదముల నెనయుచు మీఁద
నాలున్న దానికి "రాలు" వచ్చు
రేఫక మ్మినకును గృతుల నొక్కొక చోట
యతులు వికల్పాన నమరియుండు
జవరాలు గోౘ్రాలు చదురాలు ముద్దరా
లనఁగ నిల్లాల్వెలయాలు దక్క" (పుట. ౧౮.)

పైని వివరించిన యాంధ్రవైయాకరణుల యభిప్రాయమును గమనించినచో, వారు "ఆలు" ప్రత్యయము తత్సమపదములకు, దేశ్యపదములకు విధించిరేగాని, వానిని నొక ప్రత్యేక సమాసముగాఁ బేర్కొన లేదు. చిన్నయసూరి తన వ్యాకరణము నాంధ్రశబ్ద చింతామణి ననుసరించుట చేత నిట్టివానిని కర్మధారయ సమాసములయందుఁ జేర్పవలసివచ్చినది. గణపవరపు వేంకటకవి రచననుసరించి వానిని గుణవాచకములుగాఁ బరిగణించినచో, మనకు సమాసపరిగణము నంగలి దోషములు గొన్ని తొలఁగిపోఁగలవు. మఱియు చిన్నయసూరికి ముందున్న వైయాకరణులు తెలుఁగు సంస్కృత వర్ణసమామ్నాయమును విడదీయకుండ సూత్రించుట చేత, తత్సమపదములకు నాచ్ఛికపదములకు వేఱువేఱు సూత్రములు చేయ నావశ్యకతయు లేక పోయినది. ఈ విషయమును వేఱుగా చర్చింపఁబడును.

ఇట్లీ సంధి విషయమై, 'రు'గాగమ మని, 'రా'గమ మని యిరు తెఱఁగుల మత భేదములు కన్పట్టుచున్నప్పుడు, భాషాశాస్త్ర చరిత్రకారులు దీనిని గూర్చి యెట్లు చెప్పిరో చూడుఁడు.

(౧.) "కొమరుశబ్దమునకే "అలు" శబ్దము చేర్పఁగా "కొమరాలు" అను రూపము భాషలో నేర్పడిన దనుటకు సందేహము లేదు. ఇట్టి శబ్దముల సామ్యము చేతనే ప్రాచీనకాలమున "మనుమరాలు" మొదలగు దేశ్యశబ్దములును జవరాలు ముద్దరాలు మొదలగు తద్భవ శబ్దములును నేర్పడియుండును." (సంధి ౧౧౧ పుట)

ఇందలి వాక్యములు, భాషా చరిత్రకే కాక, భాషా సంప్రదాయమునకు విరుద్ధములు. వీనిని బట్టి తొలుత భాషలో నన్నింటి కంటె ముందుగా 'కొమరు' శబ్దము పుట్టిన దనియు, దానికి 'అలు' చేర్చిన తరువాతనే తక్కినవి యేర్పడినవని చెప్పవలెను. అట్లు చెప్పుట చారిత్రక విరుద్ధము అది యటుండనిండు. ఒక్క 'రు' అంతమందు గలిగిన కొమరు శబ్దమును నాధారముగ దీసికొని గదా గ్రంథకర్త లీసిద్ధాంతము నొనర్చిరి! అట్టిచో, ఈలువుటాలు, రంకుటాలు మొదలగు వానిగతి యేమి? ఇంతకు కొమరు శబ్దము దేశ్యము కాదు అది కుమార శబ్దభవము. కుమార శబ్దమునకు కొమరుఁడు అను తద్భవము కలదుగదా!

ముద్దరాలు - తద్భవమగుట యెట్లు? అది ముగ్ధాశబ్దభవ మని గ్రంథకర్త యభిప్రాయము కానోపు. అట్లయిన - వాడు పేద, అదిపేద, వాడుబీద, అదిబీద అనునట్లుగా, అది ముద్ద అని యన వచ్చునా? అప్పుడది, ముగ్ధ యను తత్సమమున గల యర్థ మిచ్చునా? బాలవ్యాకరణము ననుసరించి యివి రెండును విశేష్యములు కావు గదా!

ఈ శబ్దమును గూర్చి ముందు చర్చించియున్నాను.

(౨.) "ప్రకృతిభావ నివారణమునఁబయి య - వ లు మాత్రమె గాక ఇంకను నితరములైన యాగమములు తెలుఁగున వచ్చుచునే యున్నవి.

పేదరాలు - ముద్దరాలు - జవరాలు ఇత్యాది శబ్దములయందు రుగాగమము... పేదర్ (పేదయర్ యొక్క వికృతి = పేదవారు - పేదర్ + అలు = పేదరాలు. ఇందును అనుచిత విభాగము. ఇట్లేర్పడిన రుగాగమము ఇతర స్థలములయందు సామ్యమువలనఁగలిగినది, ధీరురాలు - గుణవంతురాలు మొదలైన శబ్దములలోని రు గాగమము సామ్యమువలననే గలిగినది."

(ఆంధ్రభాషావికాసము. ౩-౨౩, ౩-౨౪ పుటలు.)



ప్రకృతి భావనివారణమున, 'య' వచ్చుట నున్నదిగాని 'వ' వచ్చుట యెట్లో తెలియకున్నది. 'తిరువారాధనము' అను సమాస పదమును బట్టి గ్రంథకర్త లిట్లు వ్రాసిరి కాని యట్టి 'వ' ఆగమము మఱియొకచో నెచ్చటను లేదు. వలాక్షిణికులును సూత్రింపలేదు. ఇక సంధి గ్రంథమున 'రు' అనునది, కొమరు శబ్దగతమైన 'రు' కారమని చెప్పుచుండఁగా నీగ్రంథకర్తలు, దీనిని ప్రకృతి భావనివారణకై వచ్చిన యాగమమనిరి - తామే పేదయర్ = పేదవారు అని 'రు' బహువచన ప్రత్యయమును పేర్కొనుచు, తిరిగి దీనిని రు గాగమము అని యెట్లు చెప్పిరో దుర్వ్యూహముగ నున్నది.

ఇంతకంటె నసంబద్ధమగు విషయము మఱియొకటి గలదు. ధీరురాలు - గుణవంతురాలు మొదలైన శబ్దములలోని 'రు'గాగమము సామ్యమువలనే గలిగినది యనుటచేత, గ్రంథకర్త యభిప్రాయము ననుసరించి మొదట తత్సమ పదములే భాషలో నుండెడివనియు, 'ధీరురాలు' 'గుణవంతురాలు' అని రు గాగమమ మేర్పడిన తరువాతనే దేశ్య శబ్దములగు పేద, బీద, జవ మొదలగువానియందు రు గాగమము వచ్చినదనియు చెప్పవలెను. తత్సమములే తొలుత తెలుఁగు భాషలో నున్నవని చెప్పినపుడు భాషావికాస కర్తలకుగల తెలుఁగు భాషా పరిణామ జ్ఞాన మెట్టిదియో చదువరు లూహించుకొనగలరు!

పై రెండింటి వలన నీ సంధివిషయము మన కగమ్యగోచరమైనది.

(3) 1. "బహువచన రు వర్ణముపై షష్ఠీ విభక్తియందు కన్నడమున అవర్, అవర, ధీమంతర్ ధీమంతర.

2. షష్ఠ్యేక వచనముపై కన్నడము: అను, అదఱ మొదలైనవి. ఇట్టియత్వ విశిష్ఠ రేఫము సంబంధార్థమున వచ్చును పేదర + అలు బీదర + అలు అని తెనుగున నట్టి రాగమము వచ్చినదనినచో దానికి పేదలకు బీదలకు సంబంధించిన స్త్రీ యని యర్థము చేసికొనవచ్చును. అప్పుడవిషష్ఠీ తత్పురుష సమాసములగును. కాని తక్కిన ముద్ద మొదలగు పదములపై నాలుపదము చేరిన సమాసమున కిట్టి యర్థము చెప్ప వీలులేదు. కాబట్టి పేదరాలు బీదరాలు అను దానికి పేదయై స్త్రీ, బీదయైన స్త్రీ అనియే యర్థము చెప్పుట యుక్తము."

3. పేదాది శబ్దముల కాలు శబ్దము పరమగు నప్పుడు ర (అ) అనునది రెండు విధములుగ ద్రవిడభాషయందు రావచ్చును.

ధీర, సమర్థ, ప్రియ, మొదలగు పదము లెట్టి శబ్దమును జేరకయే మహతీవాచకము లగుచున్నను తెనుఁగు వ్యవహారమునఁ బునరుక్తముగ నాలు శబ్దము చేరుచున్నది. లేదా తెనుఁగున, మూర్ఖు, వృద్ధు మొదలగు రూపములవలె ధీరు, సమర్థు, ప్రియు మొదలగు నవియు మహన్మహత్త్యర్థములను సామాన్యముగ ప్రథమైక వచనమున నేర్పడి యుండవచ్చును. అప్పుడత్వమును ప్రత్యేకముగ విధింపనక్కర లేదు.

(ఆంధ్రభాషా చరిత్ర మొదటి సంపుటము 372 పుట.)

ఈ గ్రంథమున పై సూత్ర విషయము శాస్త్రీయముగఁ జర్చింపఁబడినది. బహువచనము ర (అ) ద్రావిడ భాషలలో వచ్చునను భాషా తత్త్వసిద్ధాంతముపై సూత్రవివేచన చేయబడినది. కన్నడమున అత్వ విశిష్టరూపమగు రేఫము - పేదర అని యుండుటగూడ భాషాచారిత్రక పరిణామ దృష్టిని సమంజసమై యున్నది.

(౪.) ౫౧ విష : రాగమసంధి “ దారార్థేఽత ఉదపిరః ” (ఆం. చి.) (చూ వ్యా. సం. ౯౩ విష) అను చొప్పున ఆలు శబ్దపరకత్వమున సమానాధి కరణసమాసములలో రేఫాగము వచ్చునని యాంధ్ర వైయాకరణులువచించిరి ................. శబ్దతత్త్వము నరసినపుడు ఎల్లరు - ఎల్లరన్ వారు, బాలురు, బాలురన్ మున్నగు చోటులందుఁ బ్రాచీన ద్రావిడ బహువచన రూపమగు రేఫము నిల్చినట్లే ఆలు శబ్దపరకత్వమునందును నయ్యది నిల్చుననుట యుక్తమని తోఁచును.................

బహువచన ‘ రు ’ ప్రత్యయము శబ్దావయవమగుట చేత నది సంహితావ్యవధాయక వర్ణమనుట యెంతమాత్రమును బొసఁగ నేరదు. బాలురు, నృపాలురు మున్నగు తత్సమములందును బహువచన ‘రు’ ప్రత్యయము నిలిచియుండుటచేత నాలుశబ్ద పరకత్వమునఁగొన్ని తత్సమములందును, తద్భవదేశ్యములందంతటను రేఫము సహజమే యనఁదగుననియు, దీని నగతిక గతియగు సామ్యసిద్ధాంతముచే సమర్థింప నక్కర లేదనియుఁదోఁచును. “ పేద + ఆలు = పేదల స్త్రీ ” అని యర్థము ‘ లు ’ ప్రత్యయమవతరింపని ప్రాచీన కాలమందే యిట్టి రూపము లేర్పడిన వగుటచేత నీసంధి మిక్కిలి ప్రాచీన తమమనఁ దగును.”

(ద్రావిడభాషా పరిశీలనము మొదటి సంపుటము 284, 285 పుటలు.)

పైని యుద్ధరింపఁబడిన విషయముల సారాంశము నీ క్రింద నిచ్చుచున్నాను.



౧ పేదాది శబ్దంబుల నున్న ‘ రు ’ గాగమము, ‘ రు ’ అంతమందు గల యే దేనొక శబ్దమునుండి యేర్పడినది గాదు.

౨ అది ప్రత్యయరూపమగుటచేత ప్రకృతి భావనివారణకు లేక సంహితావ్యవధాయకమునకు వచ్చినవర్ణ మెంతమాత్రము కాదు.

౩ “ రు ” ప్రాచీన ద్రావిడమునగల బహువచన ప్రత్యయము.

౪ “ రు ” ప్రత్యయము తెలుఁగున తత్సమ దేశ్య శబ్దములన్నింటికి నియతముగా వచ్చునది.

౫ “ రు ” ప్రత్యయము అత్వరూపమున ‘ ర ’ రూపము దాల్చును.

౬ పేదరు - పేదర - అని యగును.

౭ పేదర + ఆలు పేదరాలు అని రూపమేర్పడును.

౮ ఇది ‘ ఱు ’ లేక ‘ ఱ ’ గా కూడ నుండవచ్చును.

పై సారాంశములను బట్టి, అప్పకవి రాగమ సంధి విధులని చెప్పినది ప్రాచీనాంధ్ర వ్యాకరణ సంప్రదాయము ననుసరించిన దనుట నిర్వివాదము - కేతన

“ అలికి ‘రాలగు’ ”

అని సూత్రించుట ద్రావిడభాషా సంప్రదాయమునకు నవిరోధముగానే యున్నది.

చిన్నయసూరి, అప్పకవి గ్రంథమునుఁజూచిన వాఁడయ్యును నాతఁడాంధ్ర శబ్దచింతామణి మూలమునే యనుసరించిన కారణముచేతను, తెలుఁగున నంతకు ముందు వెలసిన, ఆంధ్ర భాషా భూషణాది వ్యాకరణముల యందే మాత్రమును పరిశ్రమ చేయకపోవుటచేతను నీ సంధివిషయమున సంస్కృతాంధ్రపదములకు వేర్వేఱుగా రెండు సూత్రములను చేయవలసివచ్చెను. ధీరాది తత్సమ శబ్దములకు ప్రత్యేకముగా నుత్వము విధింపవలసివచ్చెను.

చిన్నయసూరి తొలినుండి సంస్కృతాంధ్రములను వేఱుచేసి, తన వ్యాకరణ గ్రంథము రచించుటచేత ప్రత్యేక ప్రత్యేక సూత్రగణనము కావలసివచ్చినది. అట్లే కానిచో, 'పరుషములు' అను వానిని ప్రత్యేకముగా "సాంస్కృతిక పరుషములు" అని పేర్కొన వలసిన యావశ్యకతయే లేదు. ఇది యట్లుండనిండు. ప్రస్తుత సంధివిషయము.

ప్రాచీన శాసనములలో తత్సమ శబ్దములు కొన్ని ప్రథమావిభక్తి ప్రత్యయరహితముగనేగన్పట్టు చున్నవి. "పాతకు, మార్తాండ" మొదలగునవి. ఇక కావ్యములలో [1]చోడు, మల్హణు మొదలగు రూపములే కాక వైయాకరణులు సాధుత్వము ప్రసాదించిన, వృద్ధు, నీచు, మూర్ఖు, ధూర్తు మొదలగు తత్సమ శబ్దములునున్నవి. వీనికి పూర్వము వివరించిన రీతిని 'రాలు' శబ్దము చేర్చుటచేత, తత్సమములందు రూపములు సాధితము లగుచున్నవి.

వృద్ధు + రాలు = వృద్ధురాలు
నీచు + రాలు = నీచురాలు
మూర్ఖు + రాలు = మూర్ఖురాలు

ఇట్లే ధీరుఁడు అను ప్రథమావిభక్తిరూపములోని 'డు' లోపము రాగా పై విధమున 'ధీరు' అని నిల్చును. అప్పుడు,

ధీరు + రాలు = ధీరురాలు అని యీ రూపము సాధితమగును.

ధీర అను అదంతరూపమునకుత్వము విధింపవలసిన యావశ్యకతయు లేదు.

'గుణవంతు' మొదలగు శబ్దములు 'హనుమంతు' మొదలగు వానిలోవలె స్వస్వరూపముతో నిలుచు నపుడు, వానికి 'రాలు' చేర్చి నపుడు గుణవంతు + రాలు = గుణవంతురాలు అను రూప మేర్పడును.

1. పాలించె కరి కరిచాల చోడు – కుమార సంభవము. (౧. ౫౨)
జనుతెల్లఁ జూడ మలహణా – శివతత్త్వ సారము. ౪౧౫. ప.



## రాలు పదములోని 'ర' శకట రేఫము – ఱాలు

ఇంతటితో నీ విచారణమాఁగలేదు. శాసనములను పరిశీలించి చూడఁగా, 'రాలు' అను పదమునందలి ర కారము [1]శకట రేఫముగాఁ గన్పట్టు చున్నది.

నాయంకఱాలు – దక్షిణదేశ శాసన సంపుటము V సంఖ్య 1018, 1049, 1340 గల శాసనములు.

మన్మఱాలు – తెలుఁగు కవుల చరిత్ర – పుట. 260.

"ఆతని తల్లి జటచోడమన్మఱాలాతని"

తెనుఁగున బహువచన ప్రత్యయములలో శకట రేఫమును విధించు సూత్రముగలదు. చూడుఁడు.

"చెయివు బహువచన ల కారము నలఘు రేఫంబు విభాషనగు" అచ్ఛికపరిచ్ఛేదము - ౧౦ సూత్రము. సూరి యిచట 'విభాషనగు' అని చెప్పినను, ప్రాచీనకాలమున 'ఱు' అను శకటరేఫ సహిత బహువచన ప్రత్యయమే బహుళ ప్రచారమున నున్నట్లు శాసనముల వలనఁ దెలియుచున్నది.

ముందు తెల్పిన ప్రకారము వృద్ధాది శబ్దములకు, బహువచనము 'లు' చేర్పక ముందు 'ఱు' ప్రత్యయమున్నదని శాసనాదులవలన గ్రహింపవచ్చును.

వృద్ధు + ఱు = వృద్ధుఱు — వృద్ధుఱు + అలు = వృద్ధుఱాలు.
నాయకు + ఱు = నాయకుఱు — నాయకుఱు + అలు = నాయకుఱాలు.
ధీరు + ఱు = ధీరుఱు — ధీరుఱు + అలు = ధీరుఱాలు.

2. 'రాల' శబ్దమున శకటరేఫ మున్నదని తొలుత భాషాశాస్త్రజ్ఞుల దృష్టికిఁ దెచ్చినవారు సుప్రసిద్ధ చారిత్రక భాషావేత్తలు శ్రీ కుందూరి ఈశ్వరదత్తుగారు చూడుఁడు భారతి. జూన్. 1930. అనఁగా నిప్పటికి ముప్పది సంవత్సరముల క్రిందట. ఇంతవఱకు నిది ద్రవిడభాషా శాస్త్రజ్ఞులకు, వైయాకరణులకు తెలియఁబడలేదు.

పై సమాసములలో, ప్రథమావిభక్త్యేక వచనమున విభక్తి లోపము గలిగిన రూపములకు, బహువచన ప్రత్యయమగు 'ఱు' తో నియతముగా 'ఆలు' చేర్పఁబడుట చేత 'ఱాలు' అను పదమునే వైయాకరణులు గ్రహించిరని చెప్పవచ్చును. ఆంధ్రభాషా భూషణమున కేతన 'అలికిరాలగు' అను చోట "ఆలికిఱాలగు" అనియే సూత్రించి యున్నాఁడు. నేఁటి ముద్రణములలో 'రా' అని సాధు రేఫమున్నది.

ఈ "రాగమసంధి" తెనుఁగున బహువచన ప్రత్యయముల చరిత్ర తెలుసుకొనుటకు మిగుల సహాయకారియగుచున్నది. 'రాలు' 'ఱాలు' పదములలో శకటమున్నను సాధు రేఫయున్నను, నది 'ర' వర్ణమగుట నిశ్చితమే. ఇక నేఁడు సర్వేసర్వత్ర - 'లు' బహువచన ప్రత్యయముగా వాడుకలోనికి వచ్చినది - ప్రథమావిభక్తి ప్రత్యయములను వివరించునపుడు, వైయాకరణులు "డు, ము, వు, లు" అని 'లు' ప్రత్యయమును చెప్పియున్నారు కాని 'రు' గాని, 'ఱు' గాని చెప్పి యుండలేదు. 'లు' ప్రత్యయమే తొలుతనున్నచో ధీరులు+ఆలు=ధీరులాలు వృద్ధులాలు - మున్నగు రూపములు కవిప్రయోగములలో నుండవలదా! అట్టి రూపములే మృగ్యములగుటచే - 'ఱు' ప్రత్యయమే ప్రథమముగా వెలసి యుండెడిదని నిశ్చయింపవచ్చును.

చిన్నయసూరి పై సూత్రమున విభాషగానైన 'ఱు' అని సూత్రించుట చేత, నీ బహువచనరూపముయొక్క చరిత్ర తెలుసుకొనుట కవకాశము కలిగినది.

పై సూత్రమును బట్టి, శాసనమునందలి వర్ణక్రమమును బట్టి, "పెద్దఱికము, పెంపఱు" మొదలగు వాని యందలి 'ఱిక' 'ఱు' ప్రత్యయములందలి శకటరేఫవలె రాలు శబ్దమునందును, శకటరేఫమే నేఁటి వఱకును నిలిచియుండవలెను. కాని నేఁడన్నిచోటుల సాధు రేఫమే వెలయుచున్నది.



ఇచ్చట నింకొక విశేషమున్నది. చూడుఁడు. పేదఱాలు, జవఱాలు అను 'ఱు' త్వసహిత రూపములున్నను నవి స్వరయతిలో నున్నప్పుడు వాని కెట్టి మార్పును సంభవింపదు.

ఉ. ...................................ఏ
కాంతమునందునున్న జవఱాంద్ర నెపంబడి పల్కరించులాగింతియె కాక

ఇచట - ఏక+అంతము - అనియు, జవఱు+ఆంధ్రు - అనియు పదచ్ఛేదములుగాన - నిచ్చట స్వరసంధి చేత యతి సరిపోయినది కాని యిట్లే "ఱాలు" శబ్దములోని 'ఱా' హల్లుగా పరిగణితమై, రాగమ సంధివళియైన సందర్భమున నొకచిక్కు వచ్చుచున్నది. అప్పకవీయములోని పై యుదాహరణమునే తీసికొందము.

"రాలనంగ నొప్పు-రాక్షసారి" అను చోట - "రాలు" సాధు రేఫముగాన సాధు రేఫమగు రాక్షసారిలోని 'రా' తో యతి సరిపడినది.

ఱాలనంగ నొప్పు - రాక్షసారి - ఇక్కడ సాధు రేఫకును, శకట రేఫకును యతి సందర్భము గలుగును. ఇది ఛందశ్శాస్త్ర సంప్రదాయమునకు విరుద్ధము. ఏలననఁగా - మ, అ, శ, ర అనునవి ఏకతర యతులు లేక ఎక్కటి యతులలో జేరినవి. మ, అ, ర, శ అనునవి ఆయా యక్షరముతో యతి నందవు - అందును రేఫ, శకట రేఫములకు యతులు ప్రాసములు రెండును నిషిద్ధములు.

ఇంతకును అప్పకవి చూపిన ప్రయోగములకు ముందు గ్రంథములలో మనకు లభించినవానిలో "జోగు-రాలి నన్ను నంటరాకు మన్న" అనునది నందిమల్లయ ఘంటసింగయ కవుల ప్రబోధ చంద్రోదయము లోనిది. వీరు క్రీ. శ. 1480 - 1500 ప్రాంతమువారు. ఆ కాలముననే ఱాలు - రాలు గా వ్యవహరింపబడుచున్నదని పై యతివలన మనకు స్పష్టమగుచున్నది. లేనియెడల రేఫ, శకట రేఫలపట్ల యతిప్రాస నిషిద్ధము చేసిన యప్పకవి రాగమసంధిని సాధు రేఫతో నిచ్చుట తటస్థింపదు.

తెలుఁగు బహువచన ప్రత్యయములలో ‘ లు ’ మాత్రమే గాక, సాధు రేఫ గల ‘ రు ’ ప్రత్యయముగూడ కన్పట్టుచున్నది. ఈ ప్రత్యయము వారు మొదలగు సర్వనామములయందే కాక, మలినురు, భూపాలురు, బలియురు మున్నగు తత్సమ పదములయందును కన్పట్టుచున్నది. కాబట్టి తొలుత ‘ లు ’ బహువచన ప్రత్యయముతో నేర్పడిన ఱాలు శబ్దము పై ‘ రు ’ ప్రత్యయ వ్యవహారముచేత ‘ రాలు ’ గా మాఱి యట్లే కవి ప్రయుక్తమై యుండవచ్చును. చిన్నయసూరియు ‘ రు ’ అను సాధు రేఫమే వాడియున్నాఁడు. పై చర్చయొక్క సారాంశము.

౧ రాలు శబ్దము తొలుత ‘ ఱాలు ’ అని [1]శకటరేఫగా నుండెడిది. అది బహువచన ప్రత్యయమగు ‘ లు + ఆలు ’ చేర్పుటచేత కలిగినది. బహుళముగా కవిప్రయుక్తమైన కారణముచేత ‘ ఱాలు ’ అను నేకపదముగా ప్రాచీనులు గుర్తించిరి.

౨ తెనుఁగున ‘ రు ’ అను వేఱు బహువచన ప్రత్యయముండుటవలన, లు ప్రాచీనమనియు ‘ రు ’ తర్వాతిది యనియు గ్రహింపవలెను.

౩ ‘ రాలు ’ అని నిలుచుటవలన - ‘ లు ’ బహువచన ప్రత్యయము వాడుకలోనికి రాకపూర్వమే యిది వెలసినదనుట నిశ్చయము.

౪ ఛందస్సులలో, రాగమ సంధివళులవలన దీని సంధి విశేషము మన కవగతమైనది.

౫ దీని వలన తెలుఁగు వ్యాకరణమునకు, ఛందస్సునకు గల యవినాభావసంబంధము వ్యక్తమగుచున్నది.

౬ తెలుఁగునకునైసర్గికములైన, శకటరేఫ మొదలగువాని చరిత్ర నన్వేషించుటకిది యుపయుక్తము. అందుచేత పుట్టుకచేత నిది ద్రావిడభాషా సంబంధి యని నిర్ణయింపవచ్చును.

---

1. ఈ శకటరేఫ సాధురేఫల చరిత్రమును వర్ణసమామ్నాయ ప్రకరణమున ప్రత్యేకముగ చర్చించెదను.



౭ ఆంధ్రశబ్ద చింతామణియందు, “ దారాస్థైత ఉదపిరః ” (సంధి ౧౧ కారిక) అని, ‘ ర ’ సాధు రేఫమే సూత్రింపబడుటచేతను నీ రేఫములకు నా గ్రంథమునందే, రేఫ, శకట వైధర్మ్యము సూత్రింపబడుటచేతను, చారిత్రకముగా నూచిన ‘ఱ’ ప్రాచీన మగుటచేతను “ ఆంధ్రశబ్ద చింతామణి ”, అర్వాచీన కృతి యనియు స్పష్టమగుచున్నది.

## టు గాగమము

౧ ఈలువుటాలు - ౨ రంకుటాలు అను వానిలో ‘టు’ గాగమము కన్పట్టుచున్నది.

ఈలువుటాలునకు నీ క్రింది ప్రయోగము లభ్యమగుచున్నది.

౧ క. పతియున్నను బతి చచ్చిన
నితరులఁదాఁ బొందకున్న యీలువుటాలి
క్షితిఁ గీర్తియుఁ బిమ్మట పర
గతితోఁ సుఖత్వమును ధ్రువంబుగ వడయున్.
(కేతన-విజ్ఞానేశ్వరము, ఆచార కాండ 115 పద్య...)

౨ సీ. అమరుల యీలువుటాండ్రను జెఱవట్టితి
(భారతము – అరణ్యపర్వము 761.)

౩ చ. ఇలుఁగలవైన వెల్వడని యీలువుటాండ్రను దాఁకిక త్తెవై
(ఆముక్తమాల్యద ఆ. 5,70.)

౨ ఱంకుటాలు–ఈ పదము శబ్దరత్నాకరమునఁ జూపఁబడినదిగాని ప్రయోగము లీయఁబడలేదు. సూర్యరాయ నిఘంటు - 6–వ సంపుటము 879 పుటలో – ఱంకుటాలు పదము క్రింద ప్రయోగము లేదు. శంభులింగ శతకములో

తే. సూళెకుఁదిండిపోతునకు,
కుంటెన కాండ్రకు, రంకుటాండ్రకున్

అని ప్రయోగము గలదు.

పై సమాసములలో 'టు' గాగమము నీ క్రింది రీతిని సమర్థింప వచ్చును. ఇదియును, రాలు పదములో తొలుత 'ఱాలు' అని శకట రేఫయే యుండుట నిర్ధారించుచున్నది.

ఈలువు + ఱు + ఆలు = ఈలువు + ఱాలు = ఈలువుటాలు.

రంకు + ఱు + ఆలు = రంకు + ఱాలు = రంకుటాలు.

ద్రవిడభాషలో ఱ కారము 'ట్ర' ఉచ్చారణగలది - అట్టి ఱ కార పదములు తెలుగున ట కారముతో వెలయును - చూడుడు.

తేఱు - ఊఱు - అను క్రియలు ఱు కారాంతములు - వీని కృదంత రూపములు - తేట - ఊట అను ట కారాంతములు. తేఱు, తేట్రు, తేట అని రూపావతారము. ఇట్లే చిఱు - చిట్రు దీని యూప విభక్తిక రూపము చిట్టి.

ఇట్లే పై ఱు కారము 'ట' గా మాఱి 'టు' గా నిలిచినది ఈలువు + ఱాలు = ఈలువుటాలు అయినది.

3 పేరంటాలు = పేరఁటాలు - ఇదియు 'ఆలు' శబ్దమంతమందు గలది. 'పేరంటము' అను పదము దీనికి సంబంధించినది గలదు. అప్పుడు పై పదము పేరంటము + ఆలు అని విడదీయ వలెనేమో తెలియదు - అట్లయిన.

పేరంటము + ఆలు = పేరంటపుటాలు కావలెను. అది వ్యవహారమున పేరంటాలు కావలెను. ద్రవిడభాషలో "పిరాట్టియాళ్" అను పదముగలదు. దీనికి పై పదమునకు గల సామ్యమును బరిశీలించునది.

4 పురుటాలు = పురుడు + ఆలు = బాలెంతరాలు - పురుటాలికి ప్రయోగములు.



క. పురుఁడీ బోటికియింతిర
పురుఁడంబికఁగాక యొరు... [illegible]
పురుటాలికిఁ బది దినముల
పురుడు ప్రవర్తించిరెలమి పుణ్యాపుగ రితల్. (భాగవతము 1.516)

సీ. పులిక్రొత్తయీనిన పురుటింటిలోనికి
పురుటాలితగవు కొంపోవువాఁడటి (పి. శకుం. 2.46)

పురుటాలికి - పురిటియాలు అను రూపముకలదు.

సీ. పాఱివితేగానక పొత్తులలోఁబట్ల
పోనాడుకొనిన లేఁబురిటియాండ్రు (రామా. 6,250)

"పురుటాలు"లోని టు గాగమము నిట్లు సమర్థింపవచ్చును. పురుడు శబ్ద మహావిభక్తికము.

[1]పురుడు=పురిటి - దీనిపై 'ఆలు' శబ్దము చేరినప్పుడు సంధి లేక యడాగమము వచ్చును. "పురిటియాలు" పై రామాభ్యుదయ ప్రయోగము దీనిని రూఢిపఱచుచున్నది.

కాని పురుటియాలు అనునది ప్రతియోఁడుదాని నాలుక యందాడు పదము. కావున 'పురుటియాలు' ఉచ్చారణత్వరచే 'పురుటాలు' అయినది.

కన్నడ భాషలో నీ శబ్దమునకు 'పురుటు' అను రూపమున్నది. పురుటు - 'పుట్టు' యొక్క శిథిలరూపము - పురుటు - పుర్టు - పుట్టు ఆ రూపమే గైకొన్న,

పురుటు + ఆలు = పురుటాలు-అను రూపము సహజముగనే యేర్పడును. ఆలు శబ్దము పరమగునపుడు సంధియైన సమాసములు నీ క్రిందివిగలవు.

---

1. చిన్నయసూరి కుఱు, చిఱు శబ్దంబులకు సంధిలో ద్విరుక్త ట కారము విధించుటకు పై యుచ్చారణయే యాధారము. ఱ కార ట కారములు రెండును మూర్ధన్యములే గదా!

## శబ్దసంధి గతములు

౧ మగనాలు ౨ ఇల్లాలు. కాని 'మగనాలు' అను సమాసమును 'మగని+ఆలు' అని నిఘంటువుల యందు పదచ్ఛేదము గలదు. అహోబలపండితీయమున 'మగనాలు' ఇకార నిత్యసంధికి ఉదాహరణముగా నీయఁబడినది. కాని దీనిని మఱియొక రీతిని సాధింపవచ్చును.

ద్రావిడభాషలో ప్రథమావిభక్తి మహద్వాచకమగు 'అవన్' శబ్దమువలె, తెలుఁగున 'మగన్' శబ్దమును తొల్లి వెలసియుండవలెను. "అవన్ - వాను - వాణ్డు - వాండు - వాఁడు" అను రీతిగా 'మగన్ - మగణ్డు - మగండు - మగఁడు' అయినది. ఇక ద్వితీయాదివిభక్తుల యందు 'ని'గాగమము నిత్యము గదా! అందుచే నీ నదము మగన్+ఆలు=మగనాలు అని ప్రథమమున నేర్పడియుండవచ్చును.

3 వెలయాలు. వెల+ఆలు=వెలయాలు "వెలయాల్వాదులకు సంధి లేమి బహుళకము చేతనే యని యూహించునది" అని చిన్నయసూరి సంధి ౪ సూత్రము. వీనిని గూర్చి సంధి గ్రంథమున ౨౮ మొదలుకొని 33-వ పుటవఱకు పెద్ద గ్రంథము కలదు.

"అరవమున విలై" అను రూపముగలదు. అది 'అఇ' అనియు 'ఎఇ' అనియుగూడ నుచ్చరింపఁబడును. ఐ అను సంధ్యక్షర ముచ్చారణమున అఇ=అయ్ అగుట సహజమే గావున

"విలై=విలయ్+ఆళ్=విలయాళ్=వెలయాలు అను రూపమును బొందియుండును." అని దాని సారాంశము. ఆంధ్రభాషావికాసకర్త (పుట 3౧౬) యు నీ పద్ధతి నామోదించి, "తలయ్+అక్కడ=తలయక్కడ... ఇట్లేర్పడిన య కారము కాలక్రమమున సంధిలో వచ్చిన యాగమ మాత్రముగా గ్రహించియుండవచ్చును. ఈ 'య' కారము కాలక్రమమునఁ దక్షిణ మెడలకును బ్రాకియుండవచ్చును" అని వ్రాసెను.

ఇవి యన్నియు కాల్డువెలు దొరవారి వ్యాకరణమునే నమ్మి యందలి యపసిద్ధాంతములను బట్టి రచితములైనవనియు, య, వ, లు



అర్థాచ్చులగుట స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థము నిల్చుననియు ద్రావిడభాషా పరిశీలనము 232 - 236 పుటలలో సోపపత్తికముగా నిరూపితమైనది. కావున వెలయాలు శబ్దములో సంధి లేదనియు, నచ్చుట య కారము స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థము నిలిచినదనియు నిర్వివాదముగ చెప్పవచ్చును. అప్పుడు బహుళగ్రహణముచే "స్త్రీవాచక తత్సమ సంబోధనాంతములకు సంధి లేదు" అను చిన్నయసూరి సూత్రము, భాషాతత్త్వ శాస్త్ర పద్ధతులలోని, స్వరశాస్త్ర విధుల ననుసరించి శాస్త్రీయముగ నున్న దనుటలో సందేహములేదు.

## ప్రోయాలు

౪ ఇక్లు "ప్రోయాలు" అను సమాసమున యడాగమము గాన వచ్చుచున్నది. దీనికి "ప్రోలు+ఆలు" అని "ప్రోపు+ఆలు" అని వ్యుత్పత్తు లీయఁబడియున్నవి. కాని యడాగమము నిత్యముకా గాన వచ్చుటచేత నై వ్యుత్పత్తులు సరియైనవి గావు. ఏలయనఁగా, 'ప్రోలాలు' అని గాని "ప్రోపుటాలు" అను రూపములు గాని కన్పట్టవు. ఇఁక, పదాదియందు రేఫసంయుక్తముతో వెలసిన రూపముగాన నిది 'పురుళ్' 'సౌభాగ్యము' అను నర్థమున పురుళ్+ఆల్=పురుళాల్=ప్రోయాల్ అను రూపమునంది యుండవచ్చును.

౫ ఇల్లాలు (ఇలు+ఆలు=ఇల్లాలు) తమిళమున దీనికి ఇల్లాళ్ అను రూపముగలదు.

ఈ పదమునకు నచ్చుతోడనే యతి గానవచ్చుచున్నది.

౧. అత్తో యాకరమేఖలాపతికి నిల్లాలైతిఁ గాఁ గావునన్
(హరవిలాసము 7.126)

౨. కాలికిఁ గేలుసాచి యుడిగంబున మ్రొక్కుచు రాచమిన్నయి
ల్లాలికినాఁడెమైన జవరాలికి
(అచ్చ రా. యు. 4౬౪.)

ఇల్లాలుకు బహువచన రూపము ఇల్లాండ్రురు - ఇల్లాండ్రు.

సీ. మలయాచలంబునఁ జెలువయిల్లాండ్రుర
ఘణరత్నములయందుఁ బ్రతిఫలించి

(కాశీ. 1.130.)

ఇల్లాలు అను సమాసములో లకారద్విత్వములో లోపముగలుగ ఇలు + ఆలు = ఇలాలు కాదు.

క. గొల్లఁడు, వ్యాధుఁడు, రజకుఁడు
కల్లమ్మెడు వాఁడు లోనుగాఁగొంటలుఁ దా
రిల్లాలప్పురవందగు
నిల్లనపెపు చనవు దానికిచ్చిన కతనన్.

ఇల్లాలు + అప్పు = ఇల్లాలప్పు.

ఇల్లాలు అను పదమును, షష్ఠీసమాసముగాఁ బరిగణించి నుగాగమము కొన్ని యెడల నపేక్షితమగునని, యెఱ్ఱన హరివంశమున, "దాసిల్లాలుగా" (౫.౧౭౬) అను ప్రయోగము చూపఁబడినది. (చూ. ఆ. వ్యా. సం. స. పుట ౩౭౧) కాని యీ పరిగణనము కేవలము బాలవ్యాకరణానుసరణమువలననే గలిగిన దనుట నిశ్చయము.

వెంకటనాథకవి పంచతంత్రమున "కళ్లాలు" అను నొకపదము గలదు.

క. జీవనాయుల పుట్టిల్లగు
చెడుగుంగళ్లాలు పాపశేషంబునఁ గ
పడినకళంబునఁ గాపుం
గొడుకొక్కఁడు రాజబాధగుండఁడె తొల్లిన్.

(4.412.)

సూర్యరాయ నిఘంటువున మూఁడవ సంపుటమున అనుబంధము 2-వ పుటలో నిట్టర్థము వ్రాయఁ బడినది.



[1]కళ్లాలు వి. స్త్రీ ఇల్లాలు (ఇది సమాసాంతముగానే యుండును.

ఉదా: ఆడకళ్లాలు ముండకళ్లాలు. 'బ్రౌ' బ్రౌ అనఁగా బ్రౌనుదొరవారి నిఘంటువు. ఈతఁడీ పదమునకు 'Slave Girl' అని యర్థము వ్రాసియున్నాఁడు.

ఇచట ఇల్లాలు అను నర్థము యౌగికముగా వచ్చును. కళ్లాలు శబ్దము, కడలు + ఆలు = కడలాలు అని మొదటనుండఁదగును. కడలాలు - కడర్లాలు రూపాంతరము. కళ్లాలు కూడ నిష్పత్తియునర్థమును కాలక్రమమున సంతరించినవి (కడరాలు అనఁగా ముష్టురాలు) అను నర్థము 'కడరాలు' లోనేయున్న దన్నమాట నుఱుగుపరచిన వెనుక చెడుగుం గడలాలు = చెడుగుంగళ్లాలు అనఁగా చెడ్డదైన యిల్లాలు అను నర్థమున కవి ప్రయోగించియుండును. దీనికి ప్రయోగాంతరము కానరాదు.

౬. గట్టువాలు. సైరంధ్రి జాతిస్త్రీ. పరులయింట గంధపుష్పాదుల నలంకరించు స్త్రీ, గంధపుష్పాదు లమ్మెడిది. ఇందు "ఆలు" శబ్దముండుట చేతను, నిది స్త్రీ వాచకమే యగుటచేత నీ సందర్భమున చర్చింపఁ దగినది. గట్టువాలు శబ్దము, గట్టువాలు దాన, గట్టివాలు పడఁతులు, గట్టువాల్సతులు, అని స్త్రీ పర్యాయవాచకములతో కవులు ప్రయోగించుట చేత, గట్టువాలులో నిది 'ఆలు' శబ్దమే యగుట స్పష్టము అయితే "గట్టువాలు" అని స్వతంత్రప్రయోగముకూడ లేక పోలేదు.

సీ. గట్టివాల్లై లక్ష్మి గగనేని యున్నది చేరి యంతఃపుర స్త్రీజనముల

అని శ్రీనాథుఁడు కాశీఖండము - ౭. ౫౭ లో ప్రయోగించియున్నాఁడు.

---

1. తమిళ కన్నడ మలయాళభాషలలో 'కళ్లన్' పదము గలదు. దానికి ఆలు చేర్చిన కళ్లాలు కావచ్చును. దీనికి దొంగయన అర్థము. తెనుఁగున 'కల్లరి' అను రూపము దీనికి సంబంధించినది గలదు.

కాని శ్రీనాథునికన్న ముందు నన్నెచోడ కవిప్రయోగ మీ శబ్దమునకు గలదు. — (కుమార సంభవము.)

క. పాయక స్వరద్రుక పు
ష్పాయతగంధములు గొంచునప్పుడిఁ బగలున్
రేయును నింటింటికి మృదు
వాయువు సనుచుండు గట్టివాలును బోలెన్. (7.125.)

దీని వ్యుత్పత్తియుఁ బరిశీలింపఁ గగినది.

కొన్ని 'ఆలు' ప్రత్యయముతో గూడినవాని వ్యుత్పత్తియెటులఁగ రాకున్నవి.

౭ ఏరాలు - ఏరాండ్రు అను బహువచన రూపముండుటవలన నిదియు నాలు శబ్ద సంబంధియగు పదమే యగుట నిశ్చితము.

సీ. మన్నించియుత్తమాముల బావమరఁదుల
కేరాండ్ర కనుకూలవృత్తిఁ దిరిగి (పె. శకుం. 3.190.)

ఏరాండ్రు - ప్రాసలోకూడ గలదు. ఏరాండ్రను దూరబోకు - మానిసీ శతకము.

ఏరాలి శబ్దమునకుఁ దొలిప్రయోగము - సోమనాథుని పండితారాధ్య చరిత్రమున గలదు.

పుగువయేరాలికి మసలె గర్భంబు (మహిమ ప్రకరణము 287 పారట)

'ఆలు' శబ్దము స్త్రీ వాచకముగా నుండుటచే, తెలుఁగు కవులు, తత్సమ పదములైన పురుష వాచక పదములకన్నింటికిని చేర్చి, వాడుకొని యున్నారు. వానిలోఁ గొన్నింటిని నేను క్రొత్తగ వెలయించిన శబ్దరత్నాకరమున ననుబంధములోఁ జేర్చితిని. ఇంకను వందల కొలఁది గలవు.



వాని నన్నింటిని సేకరించిన "ఆలు నిఘంటువు" ప్రత్యేకముగ తయారు కాఁగలదు.

పెద్ద, చిన్న మొదలగు గుణ వాచకములకు 'ఆలు' చేర్చినప్పుడు- పెద్ద + ఆలు = పెద్దయాలు — పెద్దాలు అని కూడ రూపములు గలుగును.

వీనిలో 'పెద్దాలు' అను దానికి ప్రయోగముగలదు. చూడుఁడు. విజ్ఞానేశ్వరీయము-ఆచార కాండ ౧౧౭-వ పద్యము. చిన్న + ఆలు = చిన్నయాలే యగును కాని చిన్నాలు కాదు. ఏలయనఁగా "చిన్నములు" లోని 'ము' లోపించి, "చిన్నాలు" అని వేఱొక పదమున్నది. రూప మొక్కటియే యైన అర్థము వేఱు.

మఱఁదలు, కోడలు అను శబ్దములలోని 'లు' ప్రత్యయము ఆలు ప్రత్యయములోని లుప్త భాగమని కొందఱందురు. 'ఆలు' శబ్ద బహువచనము. ఆండ్రు అగునట్లే, మఱఁదలు - మఱదండ్రు, కోడలు - కోడండ్రు అను రూపము లండుటచేత నిది సమంజసమే. ఆండురు అను రూపము గూడఁ గన్పట్టుటచేత, 'ఆండు' అను శబ్దముయొక్క రూపవిభక్తిక రూపము 'ఆండి' యై, వగలాఁడి మున్నగు పదములేర్పడినవని మనము నిర్ణయింపవచ్చును. ఈ రీతిగా 'ఆలు' ప్రత్యయ చరిత్రమునుండి, భాషా శాస్త్ర సిద్ధాంతముల నెన్నో మనము గ్రహింపవచ్చును.

---

# ఆంధ్ర నాటకజగత్తు

S. RAMAKRISHNA SASTRY. M. A., B. O. L.

భారతదేశమున దేశభాషలలో నాటకాభావము

భారతదేశమున సంస్కృతభాషా సారస్వతములు క్రీ. శ. 12-వ శతాబ్దమునుండి బాగుగ క్షీణింపసాగి యాధునిక దేశభాషా సారస్వతము లభివృద్ధి పొందుచుండుటచే, సంస్కృతమందలి భారత భాగవత రామాయణాది పురాణకావ్యములేకాక శాస్త్ర గ్రంథము లన్నియుఁగూడ క్రమక్రమముగా నుత్తర దక్షిణ హిందూదేశభాషలన్నింటిలో ననువదింపఁబడుచుండెను. కాని నాటకములు మాత్ర మాయా దేశభాషలలో దేనియందుఁగూడ, ననువాదములు గాని స్వతంత్రరచనలుగాని, బయలు దేరకపోవుటయే కాక, యలంకార లక్షణశాస్త్రగ్రంథములు సంస్కృతమునుండి యనువదింపఁబడినపు డందలి నాటకప్రకరణములు మాత్రము వదలివేయఁబడినవి. ఈ విషయ మొక మహావిచిత్రముగాఁ గనఁబడుచున్నది. యథార్థమునకు సంస్కృతవాఙ్మయమున నుత్తమనాటకరచన క్రీ. శ. ఏడెనిమిదిశతాబ్దముల తోడనే ముగిసినది. తర్వాత వచ్చిన సంస్కృత నాటకములన్నియు ప్రాండిత్యమును ప్రకటించునవి మాత్రమేయై, నాటక కళావిహీనమై నీచస్థితికిఁ జెందినవై యున్నవి. క్రీ. శ. 12-వ శతాబ్దినుండి 19-వ శతాబ్దారంభము వఱకు నుత్తరహిందూదేశమున హిందీ మొదలైన భాషలలో 'రాసలీలలు, రామలీలలు'ను, బెంగాలీ మొదలైన భాషలలో 'యాత్రా, ఝూమర్' మొదలైన నవియు, దక్షిణహిందూదేశమున 'యక్షగానములు, కురవంజులు, వీథినాటకములు'ను నాట్యసంగీతములతోఁగూడిన దేశీయ వీథినాటక ప్రదర్శనములు మాత్రమే యుండెను. కాని నేఁటికాలమునందువలె రంగస్థలనాటకములు, సంస్కృతమందలి కాళిదాస భవభూతి హర్షాదులు రచించినటువంటివి కాని, షేక్స్పియరు మొదలైన యాంగ్ల కవులు వ్రాసినటువంటివి కాని బయలుదేరలేదు. ఆ యా దేశప్రాంతీయ జనబాహుళ్య మా యా దేశభాషలలో బయలువెడలిన యాత్రా

యక్షగానాది నృత్యసంగీతమయ దేశినాటకములతో సంతృప్తిపడుచుండిరి. అందలి నృత్యగానములు జనసామాన్యమును విశేషముగా నాకర్షించుటచే రంగస్థలనాటకములపై వారి బుద్ధిపోలేదు. యథార్థమునకు సూక్ష్మముగా నాలోచించినచో చమత్కారసంభాషణము, నుత్తమకవిత్వము, ప్రాత్రోన్మీలనము, రసభావాభినయము మొదలైనవానితోఁగూడిన రంగస్థలనాటకములు, జనబాహుళ్యమును నృత్యనాటకము లానందపెట్టినట్లుగాఁ సంతృప్తి పఱుపఁజేయఁజాలవు. విజ్ఞానవంతులకు, చిత్తసంస్కార మెక్కువగాఁగల పండితులకు, నాగరికులకును మాత్రము కాళిదాసాదులు రచించిన రంగస్థలనాటకములు హృదయరంజకములుగానుండి యానందపెట్టఁగలవు. మఱియు సంస్కృతపండితులు దేశభాషలపై నిరభిమానముగలవారగుటచే సంస్కృతనాటకములను ప్రజాబాహుళ్యముకొఱకు ననువాదము చేయ నిచ్ఛగింపక మూలమునే చదివి యానందించుచుండిరి. నాటకప్రదర్శనములు ప్రజాబాహుళ్యముకొఱకుద్దేశింపఁబడినవి. ఉత్తమ సంస్కృతనాటకములు బయలుదేరిన కాలములో సంస్కృతభాష జనబాహుళ్యమున కందుబాటులో నుండెడిది కాబట్టియే యవి యభివృద్ధిలోనుండినవి. సంస్కృతభాషతోపాటు సంస్కృతవిజ్ఞానము క్షీణించిన వెంటనే దేశభాషలందు విజ్ఞానము శీఘ్రముగ ప్రజాబాహుళ్యమునఁ జెందలేదు.

ఈ మధ్యకాలమున తురుష్కప్రభుత్వము దేశములో వ్యాపించి శాంతిభద్రతలకే ముప్పుగల్గించినది. ఆంగ్లప్రభుత్వమువలె, తురుష్కరాజులు హిందూదేశప్రజలపై దమసారస్వత విజ్ఞానప్రభావములను ప్రసరింపఁ జేయలేక పోయిరి. ఇందుచే క్రీ.శ. 12-19 మధ్య శతాబ్దముల కాలమున భారతదేశమందంతటను నృత్యసంగీత నాటకములే యాదరింపఁబడినవి, కాని దేశకాల పరిస్థితులు రంగస్థలనాటకముల కవకాశము గల్గింపకపోయినవి. మఱియు ప్రాచ్యపాశ్చాత్య దేశములందలి నాటక పరిణామావస్థలను పరిశీలించినపుడు రంగస్థలనాటకములకంటె నృత్యసంగీత నాటకములే ముందుగా ప్రచారాదరములను బడసినట్లు మనము గ్రహింపఁగలము. సంస్కృతమున కాళిదాసాదుల నాటకములు బయలుదేరక



పూర్వ ముపరూపకములను పేరుతో నృత్యనాటకములు వెలసినవి. పాశ్చాత్యదేశములలో ట్రాజిడీ కామెడీలు బయలుదేరుటకుఁ బూర్వమే ఆపెరాలు, బాలెటులు మొదలైన నృత్యసంగీత ప్రధాననాటకములు వెలసి జనసామాన్యాభిరుచిఁ జూరఁగొనినవి. తర్వాత క్రమముగా ప్రజాబాహుళ్యములో విజ్ఞానము పెరిగినపుడు నృత్యసంగీతములు లోపించిన నాటకములు బయలుదేరినవి. నృత్యసంగీతనాటకములు విజ్ఞానరహిత ప్రజలనుగూడ శీఘ్రముగ నాకర్షించి యానందపెట్టగల శక్తిగలవి.

ఆంధ్రమున సంస్కృతనాటకము లనువదింపఁబడకపోగా క్రీ. శ. 15-వ శతాబ్దమున పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి కాళిదాసుని యభిజ్ఞాన ఆంధ్రభాషలో శాకుంతలనాటకకథను, భారతమందలి శాకుంతలోపా నాటకాభావము ఖ్యానకథను గలిపి శ్రవ్యకావ్యముగ రచించినాఁడే కాని నాటకరూపమున ననువదింపలేదు. అట్లే నందిమల్లన ఘంటసింగనలను కవిద్వయముగూడ సంస్కృతమున కృష్ణమిశ్రకవికృత ప్రబోధచంద్రోదయ నాటకమును శ్రవ్యకావ్యముగ నాంధ్రీకరించిరి. ఈ స్థితి 15-వ శతాబ్దమునసే కాక తర్వాతగూడ నట్లేయున్నది. క్రీ. శ. 1704-1730 మధ్యకాలమున నున్న వెలగపూడి కృష్ణకవి మాలతీమాధవమను కావ్యమును రచించినట్లు తన భానుమద్విజయమున 'మహిలోన మాలతీమాధవీయ మనఁగ శృంగారకావ్య మొనంగఁజేసి' యని చెప్పుకొనినాఁడు. దీనిని బట్టి భవభూతికవికృత 'మాలతీమాధవ' మను సంస్కృతనాటకము నితఁడు శ్రవ్యకావ్యముగ నాంధ్రమున పై వారివలె వ్రాసెననుట స్పష్టము. మఱియు విద్యానాథుని ప్రతాపరుద్రీయమున కాంధ్రీకరణములనఁదగు విన్నకోట పెద్దనకృత కావ్యాలంకారచూడామణియందును, భట్టుమూర్తికృత కావ్యాలంకారసంగ్రహమునందునుగూడ నాటకప్రకరణము వదలివేయఁబడినది. క్రీ. శ. 1550 ప్రాంతమున చిత్రకవి పెద్దన మాత్రము దన 'లక్షణసార సంగ్రహము'న, దేశీయనాటకమగు యక్షగానమునకు మొట్టమొదట లక్షణము చెప్పినవాఁడై, తర్వాత బహుసంక్షిప్తముగ సంస్కృతనాటకలక్షణమును దెలిపినాఁడు. 1915 సం.న మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు ధనంజయకృత దశరూపకము నాంధ్రీ

కరించువఱకు నాంధ్రమున మార్గదర్శకములైన నాటకలక్షణగ్రంథములు లేవనియే చెప్పవచ్చును. పూర్వము తెలుఁగునాటక లక్ష్యగ్రంథములు లేమిచేతనే లక్షణగ్రంథములతో నవసరము లేక పోయినది. సంస్కృత నాటకము లాంధ్రీకరింపఁబడి కొన్ని సంస్కృత నాటకలక్షణానుగుణముగ నాంధ్రనాటకములు వ్రాయఁబడిన తర్వాతనే దశరూప కాంధ్రీకరణమున కవసరము పట్టినది. ఇట్లే విన్నకోట పెద్దన యక్షగానములకైనను లక్షణము వ్రాయక పోవుటకు ముఖ్యకారణము తత్పూర్వ మవికూడ లేక పోవుటయే. యక్షగానములు విరివిగా బయలు దేర మొదలిడగనే చిత్ర కవి పెద్దనయు, నప్పకవియు యక్షగానలక్షణమును దమ లక్షణ గ్రంథములలో నిర్వచింప మొదలిడిరి. ఆంధ్ర దేశమున కూచిపూడి భాగవతుల యక్షగానప్రదర్శనములలో భరతనాట్యము గూడఁగలిసి యుండుటచే జనసామాన్యము నెక్కువ యాకర్షించి, యానందపెట్టి రంగస్థలనాటకముల వైపు ప్రజలదృష్టిని మరల్పనీయలేదు.

క్రీ.శ. 18-వ శతాబ్దమునుండి యాంగ్లభాషాప్రభావమున హిందూ దేశమునందు నూత్నచైతన్యము గలిగి క్రమక్రమముగా నన్ని దిక్కులకు వ్యాపించి జనబాహుళ్యమున కుత్తేజము గల్గించినది. భారతదేశమున నాంగ్లేయుల రాజ్యపరిపాలనము స్థిర పడిన తర్వాత మెకాలేదొర రాజనీతి ఫలితముగా నాంగ్లేయ విద్యావిధానమును, నాంగ్లేయ భాషాబోధయు క్రమముగ భారతీయులకుఁగల్గి, వారి సారస్వతమందలి షేక్స్పియరు నాటకములతోఁ బరిచయమును, వాని నభినందించు శక్తియుఁగూడ చేకూరినది. క్రీ. శ. 1740 వ సం. ప్రాంతమున నింగ్లండునుండి యొక యాంగ్లేయ నాటకసమాజ మాస్ట్రేలియాకుఁ బోవుచు హిందూదేశమున బొంబాయిపట్టణములో నాగి యొక నాంగ్లనాటక ప్రదర్శము నిచ్చినది. తర్వాత 1770 సం. ప్రాంతమున గవర్నరుజనరలుకు స్థానమగు కలకత్తా నగరమునను, వర్తకకేంద్రస్థానమైన బొంబాయినగరమునందు నాంగ్లే యులు నాటకసమాజములను నెలకొల్పి ప్రదర్శనముల నొసఁగుచుండిరి. వీని ప్రభావమున వంగమహారాష్ట్రదేశములలో నాటకరంగములకు

ఆంగ్ల పరిపాలన, నాటకములరాక, ఉత్తరహిందూ స్థానము



నూత్నచైతన్యము గలిగినది. దీనికిఁదోడు బొంబాయినగరమున పార్శీనాటకసమాజముల రంగరచనారామణీయకము మహారాష్ట్ర నాటకసంఘమువారికి దోహదము చేసెను. బంగాళీభాషలో మొట్ట మొదట రచింపఁబడిన రంగస్థలనాటకము షేక్స్పియరుకృత జూలియస్ సీజరు నాటకానువాదము. ఇది 1831-వ సం.లో నాడఁబడినది. తర్వాతఁ గొన్ని సం. ల వఱకు షేక్స్పియరునాటకములే యనువదింపఁబడి యాడ బడుచుండెడివి. వీనితోఁబాటు 'నందకుమార్ రాయ్' యను నతఁడు అభిజ్ఞాన శాకుంతలనాటకమును, 'నీలమణిపాల'ను నాతఁడు 'రత్నా వళి' నాటికను ననువదించినారు. తర్వాత 'మహాగేంద్ర చంద్రుఁడు' 'కీర్తి విలాస'మను స్వతంత్రనాటకమును విషాదాంతముగ వ్రాసినాఁడు. తారా చరణ్ శిక్దారుని 'భద్రార్జున' మను నాటకరచనలో సంస్కృతాంగ్ల పద్ధతుల మిశ్రీకరణ మున్నది. హిందీభాషలోఁగూడ నిట్లే జరిగినది. హిందీభాషలో 1867-85 సం. ల మధ్యకాలమువాఁడగు భారతేందుకవి 'దుర్లభబంధ'ను పేరితో మర్చెంటాఫ్ వెన్నీసను నాంగ్లనాటకమునకు స్వతంత్రానువాదమును చేసినాఁడు. మఱియు నితఁడు హర్షకవికృత రత్నావళియు, విశాఖదత్తకృత ముద్రారాక్షసము మొదలైన సంస్కృత నాటకములఁగూడ ననువదించెను. పిమ్మట నితఁడే 'నీలదేవి' యను విషా దాంత చారిత్రకనాటకము నాంగ్లనాటకపద్ధతిలో వ్రాసినాఁడు. రంగస్థల ప్రదర్శనయోగ్యమైన నాటకములు హిందీభాషాలో భారతేందుకవితో ప్రారంభమైనవి. 1861 వ సం. లో రాజాలక్ష్మణసింహుఁడు శాకుంతల నాటకము ననువదించినాఁడు. 1873-వ సం. లో బెంగాలులో 'నేషనల్ థియేటర'ను పేరితో నొక నాటకశాల స్థాపింపఁబడినది. తర్వాత 'నోరియంటల్ థియేటర్', 'బెంగాల్ థియేటర'ను మఱి రెండు నాటక శాలలుగూడ వెలసినవి. ఈ కాలములో బొంబాయిలో వ్యాపారదృష్టి గలిగిన నాటకసమాజములు బయలుదేరినవి. వీని యజమానులు పారసీలు. 'ఒరిజినల్ థియేట్రికల్ కంపెనీ', 'విక్టోరియా థియేట్రికల్ కంపెనీ', 'ఆల్ఫ్రెడ్ థియేట్రికల్ కంపెనీ' మొదలైనవి యిట్టివి. ఈ కంపెనీవారి

నాటకములన్నియు వ్యాపారదృష్టితో నాడుటకు వ్రాయఁబడినవే. వీనిలో పాటలెక్కువ గల్గి, కథతో సంబంధములేని హాస్యముండెడిది.

దక్షిణదేశమున రంగస్థలనాటక ప్రారంభము

1875-వ సం. ప్రాంతమున చెన్నపట్నములో Madras Dramatic Society యను నాటకసమాజము స్థాపింపఁబడి యందాంగ్లేయు లాంగ్ల నాటకములను ప్రదర్శించుచుండుటచే, నాంగ్లభాషా పరిచయ ప్రభావముగల భారతీయవిద్యార్థులు, నుద్యోగులు నా నాటకప్రదర్శనములను దిలకించుచుండి, తాము గూడ నట్టి నాటకము లాడవలయునని యుత్సాహపడుచుండిరి. 1880 సం.లో పూనానుండి 'సాంగ్లీ హిందూనాటకసమాజ' మను మహారాష్ట్ర నాటకసమాజమొకటి మద్రాసునకు వచ్చి, వింతయైన నాటకరంగ పరికరములతోఁ, బైకి చుట్టుకొనిపోవు రంగురంగుల తెరలతోఁగొన్ని నాటకములను ప్రదర్శించి చెన్నపురిపౌరుల కాశ్చర్యము గల్గించినది. ఆ తర్వాతనే మద్రాసువాసియైన గోవిందరావను మహారాష్ట్రుఁ డొక నాటకశాలను నెలకొల్పి యందు తమిళనాటకములనాడించెను.1882సం.లో మఱియొక విశేషము జరిగినది. 'ఓరియంటల్ డ్రామటిక్ క్లబ్' అను నాటకసమాజ మొకటి బయలువెడలి, దానిలో నింగ్లీషు హార్మోనియముపై హిందూస్థానీ (గజల్) మట్లు, నాంగ్లహాస్యగీర్తనలు పాడఁబడుచుండెను. వీరు మృదంగమునకు బదులుగా తపలానుగూడ ప్రవేశపెట్టిరి. ఈ కాలముననే తమిళభాషలోఁగూడఁ గొన్ని నాటకము లాంగ్ల సంస్కృతభాషలనుండి యనువదింపఁబడి యాడఁబడినవి. S. V. కళ్లప్పిరావ్ పిళ్లెగారు షేక్స్పియరు కృత Merchant of venice నాటకమును తమిళములో ననువదించి తర్వాతవారికి మార్గదర్శకులైరి. పిమ్మట Cymbaline నాటకము గూడ తమిళములో ననువదింపఁబడినది. ఇట్లే సంస్కృతనాటకమగు మృచ్ఛకటికమును కదిరేశన్ శెట్టిగారను పండితుఁడు 'మణ్ణియల్ సిరుతేర్' అను పేరితో తమిళమున ననువదించెను. ఆంగ్లనాటకముల ననుసరించి పి. సుందరంపిళ్లె M.A. గారు 'మనోన్మణీయ' మను పేరితో పద్యరూపమున నాటకమును వ్రాసిరి. మఱియు స్వామినాథపిళ్లెగారి రామనాటకమును, నాగేశఅయ్యరుగారి అభిమన్య



నాటకము మొదలుగాగల యనేకనాటకములు వెలసినవి. కన్నడభాషలో 1700 వ సం. ప్రాంతమున సింగరార్యుఁడనుకవి చిక్కదేవరాజను మైసూరు ప్రభువు నాస్థానములో హళ (ప్రాత) కన్నడములో రత్నావళిని భాషాంతరీకరించి 'మిత్రవిందగోవింద' యను నామమొసఁగి మూలపాత్రల నామములను మార్చెను. 19-వ శతాబ్దమున శాకుంతలమును 'బసవప్ప శాస్త్రి' కన్నడీకరించెను. ఆ శతాబ్దమధ్యమున Merchant of venice ను వాసుదేవాచార్యులు కన్నడీకరించి యాడించెను. 20-వ శతాబ్దముననే స్వతంత్రనాటకము లీ భాషలో వెలసినవి. బళ్లారిలో ధర్మవరం కృష్ణమాచార్యులుగారు వామనచరిత్ర, ఉషాపరిణయనాటకములను కన్నడభాషలో స్వతంత్రనాటకములుగా రచించిరి. మలయాళభాషలో మాత్రమాంగ్ల నాటకముల భాషాంతరీకరణము ప్రారంభములో జరగలేదు. 1883 సం.లో కేరలవర్మ వలియకోయర్ తంబురన్ యను నతడు శాకుంతలనాటకము భాషాంతరీకరింపగా టి. నారాయణపిళ్లె యను నటుఁడాడించెను. 1888 లో సి. చట్టుకుట్టిమన్నడియార్ 'జానకీపరిణయము' ననువదించెను. అతఁడే 1892 వ సం. లో నుత్తరరామచరిత్రమునుగూడ ననువదించినాఁడు. 1889 లో మొట్టమొదటి సాంఘిక స్వతంత్రనాటకమగు 'కళ్యాణీ నాటకము', 'కొత్తుంగలూర్ కొచ్చిన్ని తంబురన్' అను నతఁడు రచించెను.

ఆంధ్రదేశము - నాటక ప్రారంభము, ధార్వాఢ కంపెని

1880 వ సం. లో సీతారాం జోషీ యాధ్వర్యమున 'ధార్వాడ కంపెనీ' యను మహారాష్ట్ర నాటకసమాజమొకటి బయలుదేరి తెలుఁగుదేశమందలి ముఖ్యపట్టణములగు రాజమహేంద్రవరము, గుంటూరు, బందరు, విశాఖపట్నము మొదలైన ప్రదేశములందు హిందీనాటకములను ప్రదర్శించినది. వీరు వీథులలో భాగవతులవలె నాటకములాడక, పెద్దపాక వేసి యా పాకలో నాటకరంగము నేర్పరిచి, దానిలో వివిధమైన రంగులుగల తెరలనుగూర్చి చక్కగ నలంకరించి యాకర్షణీయముగ రంగస్థలమును నిర్మించి యందు నాటకములను ప్రదర్శించిరి. వీరు నాటకపాత్రలకు వీథినాటకములలోవలె మోటుగ కిరీటములు, భుజకీర్తులు మొదలగు నలంకారములు వాడక, వారివారి స్థితుల ననుసరించి సహజముగ ప్రజలు ధరించు

దుస్తులనే వాడిరి. వీరి వాచకము వచనశైలిలో నుండి సామాన్యముగ నొకరితో నొకరు మాట్లాడినట్లే యుండి శృంగార రౌద్రకరుణాది రసములను మిగుల నిపుణముగను, సహజముగను ప్రదర్శించుచుండిరి. ధార్వాడ వారి నాటకప్రదర్శనములు ప్రౌఢమైన యభినయము, నుచితమైన యాహార్యము, మనోహరమైన పాటలు, రుచికరమైన వాచకము మొదలైన వానితో ననేకవిధముల నాకర్షణీయముగ నుండెను. వీరియందు చక్కని శిక్షణ, మంచి కట్టుబాటులు నున్నవి. ఇందలి నటులందఱు చక్కని విగ్రహముగల్గి పాత్రలకుఁదగిన వయోరూపములతో నుండిరి. ధార్వాడ నాటకసమాజమున నటులందఱు పురుషులే. స్త్రీ పాత్రలను గూడ పురుషులే ధరించుచుండిరి. అందఱు చక్కని శ్రావ్యమైన కంఠమును గూడ గల్గియుండిరి. వీరి నాటకపు తెరలు పైకిచుట్టుకొనిపోవుట యానాఁటి ప్రేక్షకుల కత్యాశ్చర్యకరముగా నుండెడిది. వీరి కొత్తరకము వేషములు, సీనరీలు, చెమికీదుస్తులు మొదలైనవి తెలుఁగువారికి ముచ్చట గొల్పినవి. నాటకమునకు వీరు టికెట్లనుపెట్టి విశేషధనము నాంధ్రదేశమునుండి యార్జింపఁగల్గిరి. 1885-వ సం. న ధార్వాడ కంపెనీ మఱియొకమారు తెలుఁగుదేశమునకు వచ్చి పార్సీ నాటకప్రదర్శనము లిచ్చినది. వీరి ప్రదర్శనములలో 'సీనరీ' బ్రహ్మాండముగా నున్నది.

## మొదటిదశ (1880 - 1890)

ధార్వాడకంపెనీవారు తెలుఁగుదేశమున నాటకప్రదర్శనము లిచ్చి పోయినవెంటనే యాంధ్రులలో నొక నూత్నచైతన్యముగల్గి, వారివలెనే తాముగూడ తెలుఁగులో రంగస్థలనాటకము లాడవలెనని యుత్సాహపడిరి. ధార్వాడవారు దమయూరినుండి వెడలిపోయిన వెంటనే కొన్నిపట్టణములలో వారిపాకలలోనే కొందఱు తెలుఁగునాటకములను, మరికొన్నిచోట్ల హిందీనాటకములను నాడ మొదలుపెట్టకోరిరి. కాని నాటకములు సిద్ధముగా నేవి? బందరులో కోరాడ రామచంద్రశాస్త్రిగారు వేణీసంహారము, శాకుంతలము, ముద్రారాక్షసము, నుత్తరరామచరితము నాంధ్రీకరించినట్లు చెప్పుదురు. కాని వానిలో నొక్కటియు నిప్పుడు దొరకవు. ఒక్కటియు నచ్చుకాలేదు. వీరు వేణీసంహారనాటకము



నొక్కదానినిమాత్రము నాంధ్రీకరించినట్లుగా వావిలాల వాసుదేవశాస్త్రిగారు 9-11-1883నాఁటివారి యుత్తరరామచరితాంధ్రీకరణపీఠికలో వ్రాసిరి. కాని, యది ధార్వాడకంపెనీవారు బందరుకు వచ్చివెళ్లిన తర్వాత రచింపఁబడినదో యంతకుఁ బూర్వమే వ్రాయఁబడినదో నిశ్చయముగా చెప్పుట కష్టము. వీరి యాంధ్రీకృతనాటకముల నచ్చువేయించుటకై వెలగపూడి సాంబశివరావుగారను వారిశిష్యుఁడు మద్రాసుకు గొనిపోయిన కొలఁదికాలములోనే సాంబశివరావుగారక్కడ మరణించుటచే నవి నష్టమైపోయినవఁట. పాపము! రెండవ ప్రతిని వ్రాయించి పంపక మూలమునే పంపిరి కాఁబోలు. అన్ని నాటకముల నొకేసారిగా వార్చిచిరి గాఁబోలు. రామచంద్రశాస్త్రిగారి 'మంజరీ మధుకరీయము' 1908 సం. లో బందరు C. M. S Dove press లో ముద్రితమైనది. దీని విషయమై వావిలాల వాసుదేవశాస్త్రి గారెక్కడను ముచ్చటించలేదు. రామచంద్రశాస్త్రిగారు 1900 సం. లో మరణించిరి. కాన నీ నాటకము, ధార్వాడవారు బందరుకు వచ్చిపోయిన పిమ్మటనా, పూర్వమా వ్రాయఁబడినది? ఎప్పుడైనది నిర్ణయింపలేము. వారి మనుమలైన రామకృష్ణయ్యగారు 1890 లో జన్మించినారు. కాన వారికావిషయము ప్రత్యక్షముగా తెలిసియుండదు. రామచంద్రశాస్త్రిగారి పుత్రులగు నాగేశ్వరశాస్త్రిగారు తండ్రిస్థానములో బందరు నోబిల్ కళాశాలలో నాంధ్రాధ్యాపకులుగా నుండియు, 1908 సం. లో ముద్రితమైన 'మంజరీ మధుకరీయ' నాటకమునకు పీఠికరూపమున నే విషయమును స్పష్టపఱచినట్లు లేదు. బందరులో నీ కాలమున ఈవెని లక్ష్మణస్వామిగారు, కాశీనాథుని నాగేశ్వరరావుగారు మొదలగు నటులుండి నాటకములాడుచుండఁగా రామచంద్రకవిగారి యాంధ్రీకరణ నాటకములేల ప్రదర్శింపఁబడలేదో! ఈ కాలమున నాదెళ్ల పురుషోత్తమకవిగారి హిందీ యాంధ్రనాటకములే యేల యాడఁబడుచుండెడివో? విచిత్రముగానున్నది. విశాఖపట్నములో పరవస్తు రంగాచార్యులుగారు కూడా కాళిదాసకృత శాకుంతలనాటకము నాంధ్రీకరించిరని తెలియుచున్నది. కాని, యదికూడ ముద్రణముగాక పూర్వమే మల్లాది విశ్వనాథ

కవిరాజుగారు ప్రదర్శించుటకుగాను లిఖితప్రతిని తీసికొనిపోయి పారవేసిరట. దీని కథ యిది. దీనికింగూడ ప్రతినీయక వారు మూలమునే యిచ్చి వేసిరి కాంబోలు. ఇటీవలి గ్రంథములగతియే యిట్లుండ, ప్రాచీనగ్రంథముల గతి యేమి? ఇంక కుతుకుమల్లి నరసింహకవిగారు వ్రాసిన 'కృష్ణజలక్రీడా మహోత్సవము' ను, మాడభూషి వెంకటాచార్యులుగారు రచించిన 'వామన నాటకము' ను యక్షగానములో, రంగస్థలనాటకములో నిశ్చయిముగాం దెలియరాదు. పోతే కొక్కొండ వెంకటరత్నంగారి యాంధ్రీకృత నరకాసురవిజయవ్యాయోగ నాటకము ప్రదర్శనయోగ్యము కాక పోయినది కాంబోలు.

రాజమహేంద్రవరము - కం. వీరేశలింగము

ధార్వాడకంపెనీవారు రాజమహేంద్రవరములో నాటకములాడి వెళ్లిన వెంటనే, వారువేసిన పాకను తీసివేయక దానిలోనే నాటకములాడుటకు కందుకూరి వీరేశలింగముగారు హర్షుని సంస్కృతనాటకమగు 'రత్నావళి' ని గద్యపద్యాత్మకముగను, షేక్స్పియరు నాంగ్లనాటకమగు Comedy of Errors ను, Merchant of venice ను గద్యాత్మకముగ నాంధ్రీకరించి, తన విద్యార్థులగు సోమంచి భీమశంకరము, అడవికొల్లు కనకరాజు మొదలైన వారితో నొక విద్యార్థి నాటకసమాజమును స్థాపించి 1880 వ సం.లో నాడించిరి. తర్వాత 1883 వ సం. లో వీరేశలింగముగారు శాకుంతలనాటకమును నాంధ్రీకరించిరి. 1885-వ సం. లో మాళవికాగ్నిమిత్రమును, Sheriden కృత Duenna ను 'రాగమంజరి' గా నాంధ్రీకరించి, 1886 లో హరిశ్చంద్రనాటకమును స్వతంత్రముగ రచించిరి. ప్రహ్లాదను, దక్షిణగోగ్రహణకథను నేదోయొక నాటకసమాజమునకునాటకీకరించి యొసంగిరి. తర్వాత కృష్ణమిశ్రకృత ప్రబోధచంద్రోదయమును Sheriden యొక్క 'రైవల్సు' నాటకముల నాంధ్రీకరించిరి. వీరేశలింగముగారి హరిశ్చంద్రనాటకము ప్రజారంజకముగ నుండెను. కాని బలిజేపల్లి లక్ష్మీకాంతముగారి హరిశ్చంద్రనాటకము రాంగనే దాని ప్రభావము క్రమముగా క్షీణించెను. ఈ కాలముననే వావిలాల వాసుదేవశాస్త్రిగారు జూలియస్ సీజరను షేక్స్పియరు నాటకమును గీతపద్యమయముగా



నాంధ్రీకరించిరి. పిమ్మట నందకరాజ్యమను స్వతంత్రనాటకమును 1880 లో రచించి, 1883 లో నుత్తరరామచరిత్రమును తర్వాత మృచ్ఛకటికము నాంధ్రీకరించిరి. వీరేశలింగంగారితోంబాటు వడ్డాది సుబ్బారాయుడుగారు 1883 లో వేణీసంహారమును, తర్వాత శాకుంతల, విక్రమోర్వశీయ, ప్రబోధచంద్రోదయ, మల్లికామారుత, చండకౌశికనాటకముల క్రమముగ నాంధ్రీకరించిరి. కొన్ని నాటకములలో వీరు వేషమును గూడ వేసెడివారంట.

గుంటూరు

గుంటూరులో ధార్వాడకంపెనీవారు నాటకములాడి వెళ్లిన తర్వాత 1881-వ సం.లో మిషను హైస్కూలులో తెలుంగు పండితులుగా నుండిన కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కొందఱి విద్యార్థులను జేరదీసి హిందూ నాటకసమాజమను పేరితోం దాను వ్రాసిన వచననాటకముల నాడించెను. వీరు మొత్తము ముప్పదియొక్క నాటకములను 1880-1884 మధ్యలో నా నాటకసమాజమునకు వ్రాసి యిచ్చిరంట. అవి కేవలము వారికొఱకై వ్రాయంబడుటచే నవి ప్రచురింపంబడలేదు. కొంతకాలము తర్వాత శాస్త్రిగారి దత్తపుత్రులగు గోపాలకృష్ణయ్యగారు రెండు బౌండుపుస్తకములలో ప్రతులను వ్రాయించగ, వారి బంధువులైన చల్లా జగన్నాథముగా రాంధ్రపత్రిక కార్యాలయమున ప్రచురించుటకై వానినిగొనిపోయి యట యకస్మాత్తుగా మరణించుటచే నా నాటకములన్నియు నేమైనవోకూడ తెలియరాక నష్టమైపోయినవి. ఆ నాటకములలోం గొన్నింటి పేర్లు మాత్రము దెలియుచున్నవి. 1. గయోపాఖ్యానము. 2. హరిశ్చంద్రోపాఖ్యానము. 3. ప్రహ్లాద. 4. ద్రౌపదీవస్త్రాపహరణము. 5. శ్రీరామ జననము. 6. సీతాకల్యాణము. 7. సీతాపహరణము. 8. సీతాన్వేషణము. 9. సుగ్రీవపట్టాభిషేకము. 10. కీచకవధ. 11. సుభద్రాపరిణయము 12. శశిరేఖాపరిణయము. 13. శుకరంభాసంవాదము. 14. వజ్రదంష్ట్రోపాఖ్యానము. 15. శ్రీయాళచరిత్ర. 16. యుగంధరవిజయము. 17. శివాజీనాటకము. వీనిలో ద్రౌపదీవస్త్రాపహరణము గద్యపద్యరూపముగా తిరిగి 1896సం.లో దీనపోషకసభవారి కొఱకు వారిచే వ్రాయంబడి ప్రచురింపంబడినది. పై

నాటకనామములను బట్టి తర్వాత వ్రాయఁబడిన యాంధ్రనాటకములలో ననేకముల కివి మార్గదర్శకములై యుండునని యూహింపవచ్చును. వీరి గయోపాఖ్యానమును జూచియే చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు తన గయోపాఖ్యాననాటకమును వ్రాసిరఁట. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు గుంటూరులో స్థాపించిన హిందూనాటకసమాజములో విద్యార్థదశలో నున్న కొండా వెంకటప్పయ్యగారు నాయిక వేషమును, కలపటపు నరసింహముగారు నాయక వేషమును, నితరపురుష వేషములు మంగళంపల్లి శాస్త్రి, మల్లాది సోమయాజులు, ఇవటూరి వియ్యన్న మొదలైన వారును, నితర స్త్రీ వేషములు చెన్నూరి సూర్యప్రకాశరావు, భువనగిరి సూర్యనారాయణయు ధరించెడివారు. వీరినాటకముల నతిరసవంతముగను జయప్రథముగను గుంటూరునందే కాక రాజమహేంద్రవరము మొదలగు నితర పట్టణములలోఁగూడ ప్రదర్శించెడివారని చిలకమర్తి లక్ష్మీనరసింహం, వెంకటప్పయ్యగార్ల స్వీయచరిత్రలనుబట్టి స్పష్టముగాఁ దెలియుచున్నది. వీరి హిందూనాటకసమాజమే తర్వాత ఫస్టు కంపెనీగా గుంటూరులో పేరుగైకొన్నది. వీరు నాటకములను కేవలము వినోదముకొఱకే యాడించిరి కాని ద్రవ్యార్జన కొఱకెంతమాత్రమును కాదు.

ధార్వాడ కంపెనీ వారు బందరులోఁగూడ నాటకయాత్రచేసి వెళ్లిన కొలఁది కాలములోనే దేవరసు వెంకటశివరావు, బాలకృష్ణయ్య

బందరు

గార్ల యాజమాన్యము క్రింద నేషనల్ థియేటరు, లేక, జూబినల్ హిందూ థియేటరను పేరితో నొక నాటక సమాజము స్థాపింపఁబడినది. ఇది క్రమముగా బుట్టయ్యపేటకంపెనీ యను పేరితో సామాన్యముగా వ్యవహరింపఁబడుచుండెను. దీనికి దేశికులుగా నాదెళ్ల పురుషోత్తమకవిగారును మల్లావి యచ్యుతరామశాస్త్రి గారునుండి నాటకములను గద్య కీర్తన సంస్కృత శ్లోకమయముగా వ్రాసి యిచ్చుచుండిరి. నాదెళ్ల పురుషోత్తమకవిగారు హిందీభాషలో ననేక నాటకములను వ్రాసియిచ్చుటే కాక, తెలుఁగున 1. హరిశ్చంద్ర 2. పారిజాతాపహరణము 3. అహల్యా సంక్రందనము 4. సారంగధర మొదలైన నాటకములను వ్రాసిరి. ఈ నాటకసమాజమున నిరుపమానాభినయ



దక్షుఁడైన ఈవని లక్ష్మణస్వామిగారను నటుఁడుండి హిందీ నాటకములను మహాప్రతిభతో నభినయించెడి వాఁడు. వీరితోఁబాటు మొగలిగిద్దల రామానుజరావు, జోస్యల వెంకటశేషయ్య, వెంపటి వెంకటేశ్వరులు, వంగల ఆంజనేయులను గొప్పగొప్ప నటులుండి ప్రజారంజకముగా నాటకములాడెడివారు. వీరు ముఖ్యముగా 1. పీష్వానారాయణరావు వధ, 2. శివాజి, 3. రాణాప్రతాప్, 4. ప్రతాపరుద్రీయము, 5. రామరాజను పేరుగల విజయనగర రాజ్యపతనము మొదలైన నాటకముల నాడెడివారు. ఆంధ్రనాటకరంగ చరిత్రలోని ప్రథమదశలో నఁగా 1880-1890 మధ్యకాలమున, నాటకరచనకు రాజమహేంద్రవరము ప్రథమస్థానము వహింపఁగ, నాటకాభినయమునకు బందరున కట్టి కీర్తి గల్గినది ఈమన లక్ష్మణస్వామిగారి వలన. లక్ష్మణస్వామిగారి యనన్యసామాన్యాభినయ ప్రతిభనుగూర్చి ప్రత్యేకముగా వివరింపఁదగినది. కాన నిప్పుడది వదలితిని. వీరు ప్రతినాటకమునందు ప్రధానపురుషపాత్రను వహించెడివారు. సంగీతము వీరికి రాక పోవుటచే వచనముననే వీరి గంభీరాభినయ మొప్పెడిది. నేషనల్ థియేటరే కాక బందరులో త్వరలోనే 'హిందూ థియేటర'ను పేరితో రామానాయుడు పేటలో దేవరసు సుబ్బారావు, తురగా పురుషోత్తముగారు మొదలైనవారి యాజమాన్యముతో మఱియొకటి స్థాపింపఁబడినది. వీరు కేవలము తెలుఁగు నాటకములనే యాడెడివారు. వీరికి దేశికులుగా ఫేత ఫూడి ప్రకాశము, చల్లా రామనాథశాస్త్రి, రంగాచార్యులుగార్లుండెడివారు. ఈ సమాజముననే కాశీనాథుని నాగేశ్వరరావుగారు స్త్రీ పాత్ర నభినయించెడివారఁట. వీరితోఁబాటు గండికోట నరసింగరావుగారుగూడ స్త్రీ పాత్రను, ఇవటూరి నాగభూషణముగారు పురుషపాత్ర నభినయించెడివారు. నరసింగరావుగారు శ్రావ్యముగ పద్యములను పాడగల సంగీతజ్ఞానముతోఁబాటు సాహిత్యప్రవేశముగూడ గలవారు. ఇవికాక ఛత్రపూర్ జగన్మోహన్ థియేటరను పేరితో గొడుగుపేటలో వడ్లపూడి నాగభూషణము, వేమవరపు రాసాదాసు, భట్రాజు వెంకట్రాయుఁడుగార్ల యాజమాన్యమున బయలుదేరినది. దీనిలో మాగంటి సుబ్బారావు హరిశ్చం

ద్రుఁడు మొదలైన నాయకపాత్రలను చాలగొప్పగా నభినయించెడివాఁడు. వీరితో కారుపర్తి నాగలింగము, లింగమూర్తి మొదలైన సమర్థులైన నటులుగూడ నుండి యీ నాటకసమాజమునకు పేరు ప్రతిష్టలను దెచ్చిరి.

ధార్వాడకంపెనీవారు విశాఖపటణములో నాటకములాడి పోయిన తర్వాత రాజా అంకితం జగ్గారావు, మొసలకంటి సూర్యనారాయణ రావుగార్లు 1883-85 మధ్య విశాఖపట్నముఁలో జగన్మిత్ర

విశాఖపట్నము

సమాజమును నెలకొల్పి కాళిదాసు నాటకములను, షేక్స్పియరు నాటకముల నాడుచుండి, తర్వాత 1889-90 నుండి పాదుకాపట్టాభిషేకము మొదలైన యాంధ్రనాటకముల నాడిరి. ఈ సమాజమునకు శెట్టి లక్ష్మీనరసింహము, మారేపల్లి రామచంద్రశాస్త్రి, ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగార్లు కవులుగా దేశికులుగా నుండిరి. శెట్టిమాస్టరను నాయన యీ సమాజమున బహునైపుణ్యముతో నభినయించెడివాఁడు. ఈయన రాముఁడు మొదలైన నాయకపాత్రలను, బి. నారాయణస్వామినాయుడనే యతఁడు స్త్రీ పాత్రను, మారేపల్లి రామచంద్రశాస్త్రి యర్జునుఁడు మొదలైన పాత్రలను ధరించెడివారు.

1874 వ సం. లోనే విజయరామ గజపతిగారు విజయనగరములో 'జగన్నాథవిలాస సభ' యను పేరితో నొక నాటకసమాజమును

విజయనగరము

స్థాపించి సంస్కృతనాటకములను మాత్రమే యాడించుచుండిరి. 1879 సం.లో విజయరామ గజపతిగారు మరణించుటచే, వారి కుమారు లానందగజపతిగా రా సమాజమును స్వీయ పరివేక్షణక్రిందకుఁ దీసికొని నాటకప్రదర్శనములను యథాప్రకారముగా సాగించుచుండిరి. ఈ కంపెనీవారు శాకుంతలము, విక్రమోర్వశీయము మొదలైన నాటకము లాడెడివారు. ఇందులో గంటి బుచ్చిశాస్త్రిగారు దుష్యంత పురూరవపాత్రలను, చొప్పల్లి నరసింహంగారు శకుంతల భూమికను, కత్తా పేరయ్యశాస్త్రిగారు కణ్వవిదూషక పాత్రలను ధరించి మహాసమర్థతతో నాడెడివారట. తర్వాత తెలుఁగు నాటకములాడుటకు



'విజయరాయ డ్రామెటిక్ ఎకాడమి' యనునది తాతా యుమామాహేశ్వరంగారి యాధ్వర్యమున నెలకొల్పఁబడెను. ఇందు రామాయణం సర్వేశ్వరశాస్త్రి మొదలైనవారు నటించెడివారు.

1. ధార్వాడ కంపెనీవారు నాటకములాడి వెళ్లిన యూళ్లలో నాటకసమాజములు వెలసినవి. 2. హిందీ, బంగాళీభాషలలోవలె మొదట

నాటక ప్రథమ దశాలక్షణములు

నాంగ్లనాటకములును తర్వాత సంస్కృతనాటకములు నాంధ్రీకరింపఁబడినవి. 3. ఈ కాలములో స్వతంత్ర నాటకములు గద్యలోను కీర్తనలతోను, సంస్కృతశ్లోకములతోడ వెలసినవి. పద్యము లక్కడనున్నను విశేషము సంగీతముగాని హార్మోనిప్రమోఁతగాని లేక శ్రావ్యముగఁ జదువఁబడెడివి. 4. నటులు విద్యావంతులై ధనాపేక్ష లేక నాటకములను ప్రదర్శించెడివారు. 5. వలసినచో నాటకకర్తలుగూడ ప్రదర్శనమునఁ బాల్గొనిడివారు. 6. బందరులో మాత్రము హిందీనాటకములుగూడ ప్రదర్శింపఁబడెడివి. 7. విజయనగరములో మాత్రము కేవలము సంస్కృతనాటకములే ఆనందగజపతిగారి యాధ్వర్యము నాడఁబడెడివి. ఈ కాలములో బయలుదేరి నిలిచియున్న కోరాడ రామచంద్రశాస్త్రిగారి మంజరీమధుకరీయ మను నాటకమును, వాసుదేవశాస్త్రిగారి నందకరాజ్యము, జూలియస్ సీజరునాటకములును రచనలో చాలా చాందసముగా నున్నవి. భాషగూడ సరళముగగాని ధారాళముగగాని లేకున్నవి. అందుచేతనే యీ నాటకముల నెవ్వరు ప్రదర్శింపకపోవుటలో నాశ్చర్యములేదు. ఈ నాటకరచనకంటె కొండుభోట్ల సుబ్రహ్మణ్యశాస్త్రిగారి రచన కొంత మేలు. వీరందరి నాటకములకంటె వీరేశలింగముగారి స్వతంత్ర నాటకములే చాల శ్రేష్ఠములుగా నున్నవి. వీరి యాంగ్లానువాదములుగూడ పై జూలియస్ సీజరు అనువాదముకంటె మేలుగా నున్నవి. ఇఁక వీరేశలింగముగారి సంస్కృతనాటకాంధ్రీకరణము విషయమై వేరుగ చెప్పనక్కరలేదు. వారి శాకుంతలము నేఁటికి నుత్తమముగా పరిగణింపఁబడుచున్నది. ఇందుచేత నీ దశలో నాటకరచనకు రాజమహేంద్రవర మగ్రస్థానము చెందినదని వెనుక తెల్పఁబడినది.

## రెండవ దశ (1890 - 1910)

ఇతరాంధ్రప్రదేశములలో ధార్వాడకంపెనీవారు నాటకములు ప్రదర్శించినట్లుగ 1884 వ సం. లో జంఖండికంపెనీయను పార్శి నాటకసమాజము పూనానుండి వచ్చి బళ్లారిలో నాటకములను ప్రదర్శించినది. ఇందుచే బళ్లారిలోఁగూడ నూత్నచైతన్యముగల్గి తాముగూడ నట్టినాటకము లాడవలెనను నుత్సాహము రేకెత్తినది. తత్ఫలితముగ బళ్లారిలో న్యాయవాదివృత్తిలోనున్న ధర్మవరం రామకృష్ణమాచార్యులగారు సంగీతశాస్త్రపండితులుగూడ నగుటచే పార్శిమట్లు, పద్యములతోసహా నాటకములు వ్రాయ మొదలిడి 1887 సం. లో చిత్రనళీయనాటకమును మొట్టమొదట వ్రాసి తన మిత్రులతోడను బంధువర్గముతోడఁ గూడి యభినయించిరి. ఇది యాంధ్రనాటకరంగచరిత్రలో రెండవ దశ. వీరు చక్కని నటులుగూడ నగుటచే వీరు రచించిన నాటకములన్నియు ప్రదర్శన యోగ్యములగునట్లు గూర్పఁబడినవి. సరసవినోదినిసభ యను నాటక సమాజమును వీరు స్థాపించి తమ నాటకముల నందాడిరి. వీరు రచించిన యితర నాటకములు 1. సారంగధర, 2. చంద్రహాస, 3. పాదుకాపట్టాభిషేకము, 4. ప్రహ్లాద, 5. సావిత్రి, 6. ప్రమీలార్జునీయము, 7. పాంచాలీస్వయంవరము, 8. వరూధిని, 9. చిరకారి, 10. మోహినీరుక్మాంగద, 11. బృహన్నల 12. రోషనార, 13. ముక్తావళి. ఇవి వీరి ముద్రితనాటకములు. ఇఁక వీరి యముద్రితనాటకము లీక్రిందివి. 1. ఉషాపరిణయము, 2. యుధిష్ఠిరయౌవరాజ్యము, 3. సీతాస్వయంవరము, 4. ఘోషయాత్ర, 5. మదనవిలాసము, 6. ఉన్మాదకామప్రేక్షణికము, 7. ఉషాకళ్యాణము, 8. రాజ్యాభిషేకము, 9. సుగ్రీవపట్టాభిషేకము, 10. విభీషణపట్టాభిషేకము, 11. గిరిజాకల్యాణము, 12. హరిశ్చంద్ర, 13. అజామిళము (కేవలవచనము). ఇవి కాక కన్నడభాషలో వామనచరిత్రయు, నుషాపరిణము, నింగ్లీషుభాషలో హరిశ్చంద్రనాటకమును గూడ వారు రచించిరి.

బళ్లారి

ధర్మవరం కృష్ణమాచార్యులు



నాటకమున వీరు ముందు వచనభాగమంతయు రచించి తరువాత పద్యములను వలయుచోట వ్రాసి కలుపు నలవాటుగల వారగుటచే పద్యములలోని భావములు గద్యములలోఁ బునరుక్తిగానుండుట సంభవించినది. వీరు నాటకములను వ్రాయుటలో సంస్కృతాంగ్ల పద్ధతులను రెండును వినియోగించుకొని, స్వేచ్ఛగా సమకూర్చిరి. ఇందుచే భారతీయ నాటక సంప్రదాయవిరుద్ధముగాను, నాంగ్లనాటక సంప్రదాయాను సారముగను విషాదాంతనాటకములగు సారంగధర మొదలైన వానిని రచించిరి. ఇంతియేకాక, నాటకాంకములను రంగములుగా విభజించుట, ప్రొలోగు, నెపిలోగులను పూర్వోత్తరరంగములను పేరితోఁగూర్చుట మొదలైనవి మఱికొన్ని గలవు. కాని యీ యాంగ్ల నాటక లక్షణములు గూడ యథాతథముగ లేక కొంత స్వాతంత్ర్యముతోఁగూడినవి. వీరు తమ నాటకములలో వాడిన పార్శిమట్లు మాత్రము పార్శినాటక సంప్రదాయప్రభావమువలననే యని చెప్పవచ్చును. వీనిని ప్రజారంజకమునకై వ్రాసినట్లుగా చిత్రనళీయనాటక పీఠికలో వీరు చెప్పుకొనినారు. కాని వానిని వీరనుబంధములో వేరుగా మాత్రమే చేర్చిరి. వీరి నాటకములలో చిత్రనళీయమును, సారంగధయును బహుప్రజామోదమును బొంది యనేక నాటకసమాజముల వారిచే ప్రదర్శింపఁబడినవి. సరసవినోదినీసభ తరపున వీరు దమ నాటకములను మద్రాసు మొదలైన చోట్లకుఁగూడ పోయి ప్రదర్శించిరి. ఆచార్యులవారికి 'నాటకపితామహ' యను బిరుదమును గద్వాలరాజాగారొసంగి సన్మానించిరి. వీరి నాటకములలో పౌరాణికములే యధికములుగా నున్నవి. ఆచార్యులవారు బాహుక, దశరథ, రాజనరేంద్రాది వేషములను నిరుపమానముగ నభినయించెడివారు నాటకరంగమున.

బళ్లారిలో వీరికి పోటిగా కోలాచలము శ్రీనివాసరావుగారు సుమనోరమసభ యను నాటకసమాజమును స్థాపించి యనేక నాటకములను రచించి ప్రదర్శింపఁ జేయుచుండిరి. వీరి యీ సమాజములోనే ధర్మవరము రామకృష్ణమాచార్యులవారి మేనల్లుఁడును, సుప్రసిద్ధనటుఁడునైన తాడిపత్రి రాఘవాచార్యులుగారు నాట్య

కోలాచలము శ్రీనివాసరావు

సాధనను గాంచి ప్రఖ్యాతి వహించిరి. శ్రీనివాసరావుగారుకూడ నాచార్యులవారివలెఁ దమ నాటకములలో పాటలను ప్రవేశ పెట్టుటయే కాక, యాంగ్లనాటక సంప్రయానుగుణముగ నాటకరచన గావించుచు విషాదాంతముగా నాటకములను రచించిరి. వీరి రచనలలో నాచార్యులవారి రచనలందుకంటె చరిత్రాత్మకము లధికము. వారి నాటకము లివి. 1. హరిశ్చంద్ర 2. పాదుకాపట్టాభిషేకము, 3. చంద్రహాస, 4. ప్రహ్లాద, 5. కీచకవధ 6. లంకాదహనము, 7. ద్రౌపదీవస్త్రాపహరణము, 8. శ్రీరామజననము, 9. మదాలస, 10. రుక్మాంగద, 11. గిరిజాకల్యాణము, 12. బభ్రువాహన, 13. సీతాకల్యాణము. ఇవి పౌరాణికములు. ఇఁక చారిత్రకములు 1. రామరాజ్యపతనము, 2. సుల్తానాచాందుబీ, 3. కాళిదాసు-భోజరాజు, 4. ప్రతాపాగ్బరీయము, 5. చంద్రగిర్యభ్యుదయము 6. మైసూరురాజ్యము, 7. శిలాదిత్య, 8. రోషనార. తర్వాత నివి సాంఘికములు 1. మానావమానము, 2. సీమంతిని, 3. శిరోమణి, 4. యువతీవివాహము 5. మానసికపిశాచము. వీరి నాటకములలో రామరాజ్యపతనము ప్రజారంజకమై యనేక సమాజములవారిచే నాడఁబడెను. ఇది విషాదాంతము. ఇందులో పఠాణివేషమును ధరించి తాడిపత్రి రాఘవాచార్యులుగారు దమ నాట్యకౌశలమును ప్రదర్శించుచుండెడివారు. శ్రీనివాసరావుగారు దమ నాటకములలో హాస్యరసమును సముచితముగా ప్రతిపాదించినారు. బళ్లారివారి నాటకములలో ధర్మవరము గోపాలాచార్యులవారు వ్రాసిన రామదాసు నాటకము, సుభద్రాహాపకమును, కోలాచలము సుబ్రహ్మణ్యశాస్త్రిగారు రచించిన లవకుశ, కృష్ణలీలలు నను నాటకములుగూడ ప్రజారంజకములైనవి. రామదాసు నాటకములో రాఘవాచార్యులవారి రామదాస పాత్రాభినము స్తవనీయముగ నుండెడిది. కొన్ని నాటకములు నటుల యభినయ కౌశల విశేషముచేత ప్రజారంజకములగుచున్నవి.



ఆంధ్రనాటకములలో పార్సీమట్లను విశేషముగా ప్రవేశపెట్టి ప్రజారంజనము చేసినవారు బళ్లారివారు. ఇవి క్రమముగా రాజమహేంద్రవరమునకును తర్వాత బెజవాడ మైలవరము కంపెనీ, యేలూరు మోతేవారి కంపెనీలకే కాక యాంధ్రదేశమంతటను వ్యాపించినవి. వీనివలన నాంధ్రభాష భ్రష్టమగుటయే కాక, నాటకప్రదర్శనమున హార్మోనీ తబలా మ్రోఁత లధికమై, ప్రశాంత నాటకాభినయ ప్రదర్శమునకుఁగూడ భంగము గలిగించి, జనసామాన్యములో నొక యనుచిత దుష్టాభిరుచిని మొలకెత్తించి నాటకకళకు వేరుపురుగుగా పరిణమించినది. ఇట్లనుటచే నాటకమున పాటలుండఁ గూడదని నాభావము గాదు. పద్యములుగాని పాటలుగాని మితముగానుండుట చాలమంచిది. 'అతి సర్వత్ర వర్జయేత్'. బళ్లారివారి నాటకములలో కూర్చుండిన పాట, నిలుచుండిన పాట మాదిరైపోయినది. అందులో పార్సీమట్ల ధోరణిలో తెలుఁగున పాటలను రచించుటచే, తెలుఁగు మాటలు తునకలు తునకలుగా మారి యర్థభంజకములై భాషనే పాడుచేసినవి. బళ్లారివారి నాటకములలో పాట లధికమైనట్లే, తిరుపతి వెంకటేశ్వరకవుల నాటకములలో పద్యము లధికమై మితిమీరిపోయినవి. కాన నాటకములలో పాటలు పద్యములును సందర్భౌచిత్యములను పాటించి నాటకకర్తలు వాడకపోవుటచే నసమర్థులగు నటుల చేతులలోఁబడి, యవి యవక తవకలై పోవుటయే కాక, నాటకాభినయమునకు భంగకరములగుటయు, ముందు ముందు నాటకములలోఁ బద్యములు, పాటలునుండరాదనియు, నాటకప్రదర్శనమున నటులు సంగీతముతో పద్యములు పాడరాదనియెడు నిర్బంధముగూడఁ జేయవలసిన గతికి కారణమైనది. తత్ఫలితముగా నద్యతనకాలమున వచననాటకముల నాదరించుట జరుగుచున్నది. అందుచే నాటకములు నీరసములై చప్పిడిగా తయారైనవి. ఆ నాటకప్రదర్శనములుగూడ వానికిఁ దగినట్లే నిత్యము వీథిలోఁజరుగు ముచ్చట్లవలెఁ గావలసివచ్చినవి. నాటకము ప్రజాభిరుచులను దిద్దగల సామర్థ్యముగలవగుచున్నవి; కాన, నాటకకర్తలు నటులుగూడ కేవలము తాత్కాలిక ప్రజారంజకత్వమే కాక, రాఁబోవు దుష్ఫలితముల వైపుఁగూడ దృష్టినుంచుకొనవలయును.

ధార్వాడకంపెనీ వారు నెల్లూరునకుఁ బోయి నాటకములాడినట్లు గనఁబడదు. కాని బళ్లారివారు మద్రాసునకుఁ బోయి నాటకము లాడుట

నెలూరు

వలనను, నితరాంధ్రపట్టణములలో నాటకప్రదర్శనములు ప్రబలుటవలనను నాటకాభిరుచి రేకెత్తి 1890-95 సం. మధ్యకాలమున వేదం వెంకట్రాయశాస్త్రిగారు ఆంధ్రభాషాభిమాని సమాజమను నాటకసంఘము నొకదాని నట నెలకొల్పి నాటకముల నాడింప మొదలుపెట్టిరి. వారు 1891 సం.లో నాగానందనాటకమును, 1896 వ సం.లో కాళిదాసుని శాకుంతలనాటకము నాంధ్రీకరించియు, 1897 వ సం.లో ప్రతాపరుద్రీయమను స్వతంత్రనాటకమును రచించియు నాడింప మొదలుపెట్టిరి. ఆ సమాజములో కందాడై శ్రీనివాసన్ గారను నటుఁడు బహుసమర్థతతో దుష్యంత ప్రతాపరుద్రుల వేషములను ధరించెడివారఁట. సందగిరి హనుమంతరావుగారు శకుంతలవేషమును, బంగారయ్యగారు కణ్వవేషమును, సరస్వతి రంగస్వామిఅయ్యంగారు యుగంధరుఁడును, డా. కే. గోపాలస్వామి అయ్యంగారు విద్యానాథునిపాత్రమును బహుళనైపుణ్యముతో నభినయించెడివారట. వెంకట్రాయశాస్త్రిగారు

వేదం
వెంకట్రాయ
శాస్త్రి

క్రమముగా, 1919 వ సం.లో మాళవికాగ్నిమిత్రమును, 1920వ సం.లో నుత్తర రామచరిత్రమును, 1921 వ సం.లో రత్నావళీ విక్రమోర్వశీయ నాటకముల నాంధ్రీకరించిరి. మఱియు స్వతంత్ర నాటకములగు ఉషాపరిణయమును 1901 వ సం.లోను, బొబ్బిలియుద్ధమును 1916 వ సం లోను రచించిరి. శాస్త్రిగారికి ప్రతాపరుద్రీయ నాటకమునందభిమానముమెండై స్వంత పర్యవేక్షణము క్రింద ప్రదర్శనమును దయారు చేయించెడివారఁట.

ఇంతవరకు నాటకకర్తలు దమ నాటకములలో గ్రాంథికేతర భాషను ప్రవేశపెట్టుకు భయపడుచుండిరి. అభిజ్ఞానశాకుంతలాంధ్రీకరణములో క. వీరేశలింగముగారు చేపలుపట్టు పల్లెవానికిఁగూడ గ్రాంథిక భాషనే వాడిరి. ఇందుచే నీ పల్లెవాఁడు బాలవ్యాకరణ మెక్కడ చదివెను రా యని యనిపించును. వెంకట్రాయశాస్త్రిగారు మాత్రము దన ప్రతాపరుద్రీయ నాటకములో తురకవారికి తురకతెనుఁగును, చాకలిపేరిగానికి చాకలి యాసతోఁడి తెలుఁగును, పడవలాగు పల్లెవారికి వారి యాసతోఁడి తెలుఁగు పాటలను పాత్రోచితముగ తెలుఁగు భాషనువాడి నాటకమును హృదయరంజకముగా రచించిరి. దీనితోఁబాటు ప్రతాపరుద్రీయకథ యుదాత్తమై కల్పనాచమత్కారముతోఁగూడి, యుగంధరుని యుదాత్తత, పిచ్చివాని యున్మత్తత, చాకలివాని చపలతలతో పాత్రపోషణము చక్కఁగ నిర్వహింపఁబడుటచే నాంధ్రనాటకములలో నిది యుత్తమస్థానము నొందినది. వీరి నాటకసమాజమువారు శాస్త్రిగారి నాటకములను దప్ప యితర నాటకములను ప్రదర్శించెడివారు గారు.



నెల్లూరిలోనే తూములూరి శివరామయ్యగారు, ముత్తరాజు సుబ్బరావుగారు మొదలైనవారి యాధ్వర్యమున నాంధ్రసభయను పేరితో మఱియొక నాటకసమాజము వెలసి బళ్లారివారి నాటకముల నాడ మొదలు పెట్టిరి. ఈ సమాజమున సుప్రసిద్ధ నటులగు నెల్లూరి నాగరాజా రావుగారు రామరాజునాటకములో పఠానువేషమును, పాదుకాపట్టాభిషేకములో దశరథుఁడు, ప్రహ్లాదలో హిరణ్యకశ్యపుఁడు, చిత్రనళీయములో నలుఁడు మొదలైన పాత్రముల నిరుపమానముగ నటించెడివారు. ఈ సమాజముననే కె. శ్రీనివాసాచార్యులుగారు స్త్రీ పాత్రములను నైపుణ్యముతో నిర్వహించెడివారు. నేలనూతుల రామకృష్ణయ్యగారు సారంగధరుఁడు, భరతుఁడు మొదలైన వేషములను వేసెడివారు. నాగరాజారావుగారు నిరుపమాన నటుఁడై బళ్లారి రాఘవాచార్యులగారితో సమానముగా భావకాభినయమునఁ గ్రొత్తదారులలో నాడుచుండిరి. వీరిని గూర్చి ప్రత్యేకముగా చెప్పఁదగినది. ముత్తరాజు సుబ్బారావుగారు శ్రీకృష్ణతులాభారము మొదలైన నాటకములనుగూడ రచించిరి.

కొంతకాలమునకు కందాడై శ్రీనివాసన్ గారు వెంకట్రాయశాస్త్రి గారి నాటకసమాజమునుండి విడివడి సుగుణవిలాససభ యను దానిని స్థాపించి నాటకము లాడఁజొచ్చిరి. దీనిలో రాధాకృష్ణయ్యగారు కబీరు,

జి. రామచంద్రయ్యగారు స్త్రీవేషము నింక చెంచురామయ్యగారితరవేషముల నభినయించుచుండిరి.

1893 వ సం.లో పూనాసాంగ్లీ కంపెనీని యనునది మఱియొకటి బలవంతరావు ఆధ్వర్యమున నాంధ్ర దేశ నాటకసంచారమునకై బయలుదేరి నాటక ప్రదర్శనముల నీయసాగినది. తర్వాత 1897 ప్రాంతమున బాలీవాలా థియేటరను పార్శీకంపెని యాంధ్ర దేశములో సంచారముచేసి హిందీ నాటకములను ప్రదర్శించినది. వీరు వైరువర్కు, చమ్కీపూసల దుస్తులు, పార్శీమట్లు, తబల, హార్మోనియములను నాటకప్రదర్శనమున ప్రవేశ పెట్టిరి. వైరువర్కు అనగా నారదుఁడు స్వర్గలోకమునుండి వచ్చినట్లు చూపుట కినుపతీగెల కుయ్యోలవేసి, యూయలమీఁద నారదుని నిలువఁ బెట్టి తీగెలయాధారమున నాకాశమునుండి భూలోకమునకు వచ్చునట్లు చూపఁబడెడిది. ఆంజనేయులు సముద్రమును దాటుట కతని నడుమున కొక పట్టాను గట్టి, దాని కినుపరింగుల నమర్చి, వాని కినుపతీగెలు తగిలించి తీగెనాధారముగ లాగెడివారు. ఇట్టి విచిత్రములైన పనులను వైరువర్కులనెడివారు. ఇవి నాటకమున విస్మయము గొల్పుచుండెను.

ఈ కాలమున రాజమహేంద్రవరములో నిమ్మానేని హనుమంతరావునాయుఁడుగారి సాయమున చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు 1890 వ సం. ప్రాంతమున హిందూనాటకోజ్జీవక సమాజమును స్థాపించిరి. అప్పుడు లక్ష్మీనరసింహముగారు

రాజమహేంద్రవరము

1. గయోపాఖ్యానము 2. ప్రసన్నయాదవము, 3. పారిజాతాపహరణము, 4. చంద్రహాస 5. ప్రహ్లాద, 6. తిలోత్తమ, 7. ప్రచ్ఛన్నపాండవము మొదలైన స్వతంత్రనాటకములను రచించిరి. తర్వాత భాసనాటకముల నన్నింటి నాంధ్రీకరించిరి. ఈ నాటకసమాజములో నిమ్మానేని హనుమంతరావుగారు నాయకపాత్రను, టంగుటూరి ప్రకాశముగారు నాయికపాత్రను వహించెడివారు. తాళ్లూరి నరసింగరావుగారు గూడ నిందులో నటులై యుండిరి.



గుంటూరులో కొండుబొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు 1880 సం.లో స్థాపించిన విద్యార్థుల హిందూనాటకసమాజములో క్రమముగా పెద్ద పెద్ద నటులు చేరిరి. దీనితోఁబాటు షేక్ కనకరత్నముగారు మఱియొక నాటకజమాసమును స్థాపించిరి.

గుంటూరు

ఇందుచే హిందూనాటక సమాజము 'ఫస్టు కంపెనీ' యనియు షేక్ కనకరత్నంగారి సమాజము 'సెకండు కంపెనీ' యని పేరు వహించెను. ఫస్టు కంపెనీలో సుప్రసిద్ధ నటులైన హరిప్రసాదరావు, కోపల్లి హనుమంతరావు, పత్రి గోపాలరావు, బొడ్డుపల్లి శాస్త్రులు మొదలైనవారు నటులై బళ్లారివారి చిత్రనళీయము, సారంగధర, కందుకూరివారి శాకుంతలము, వడ్డాదివారి వేణీసంహారనాటకముల నతిసమర్థతతో నాడుచుండిరి. వీరిలో హరిప్రసాదరావుగారు సహజనైపుణ్యముతో నలుఁడు, సారంగధరుఁడు, దుష్యంతుఁడు మొదలైన పాత్రములను నిరుపమానముగ నభినయించెడివారు. వీరు రంగస్థలమున

హరిప్రసాదరావు

పద్యమును చక్కని సంగీతముతో, శ్రావ్యమైన కంఠస్వరముతో నెంతటి క్లిష్టపద్యమైన నర్థమగునట్లుగ రసవంతముగ పాడి సామాజికుల నానంద పెట్టెడి వారు. వీరు బళ్లారివారి పార్శీమట్లును గూడ గడుమనోహరముగ పాడెడివారు. ఈతని విగ్రహముగూడ రాజవేషమున కన్నివిధముల తగియుండి రక్తిగట్టించెడిది. శృంగార రసప్రధానమైన నాటకములలో రాజవేషము నీయనవలె రక్తికట్టింపఁగల సమర్థుఁడగు నటుఁ డా కాలమున నే కాక తర్వాతఁగూడ నెక్కడ నాంధ్రులలో లేఁడని యందఱు నంగీకరించిరి. ఇందుచే 'ఆంధ్రనట పితామహుఁడ'ని యీయనకు బిరుదీయఁబడినది. ఈ బిరుదున కీతఁడు సర్వవిధముల తగినవాఁడే. ఈయన గుంటూరు మునసబుకోర్టులో కాపీయిస్టుగానుండి నాటకకళాసేవ చేసెడివాడు. గొప్పవిద్యావంతుడు గాక పోయినను నీతఁడు కళాభినివేశము విశేషముగాఁ గలవాఁడు. వీరు వేణీసంహారములో దుర్యోధనుఁడును, చంద్రహాస హరిశ్చంద్రలలో నాయకపాత్రలనుగూడ ధరించి మెప్పించెడివాడు. వీరి ప్రక్కన కోపల్లి హనుమంతరావుగారు దమయంతి, చంద్రమతి, శకుంతల మొదలైన స్త్రీ పాత్రల నభినయించెడివారఁట. ఫస్టుకంపెనీ

వారు దమ నాటకప్రదర్శనములను గుంటూరునందే కాక బందరు, రాజమహేంద్రవరము మొదలైన పట్టణములలోఁగూడ ప్రదర్శించి పేరు గాంచిరి. 1896 వ సం. నకే వీరు దమ నాటకప్రదర్శనములలో సీనరీ, చెమికీ దుస్తులను ప్రవేశపెట్టిరి.

గుంటూరు సెకండుకంపెనీలో మల్లాది గోవిందశాస్త్రి, ఎనమండ్ర శీనయ్య, బలిజేపల్లి పెదచిన లక్ష్మీకాంతములు, గోవిందరావునాయుడు, పత్రి సీతాపతి, ఎడవల్లి సూర్యనారాయణ మొదలైనవారు నటించెడివారు. వీరుగూడ చిత్రనళీయము, సారంగధర, వేణీసంహారనాటకములాడుచు, తిరుపతి వేంకటకవుల పాండవవిజయోద్యోగ నాటకములను గూడ బహునైపుణ్యముతో నాడెడివారు. ఈ సమాజములో మల్లాది గోవిందశాస్త్రిగారు సారంగధరుడును, పాండవ నాటకములలో శ్రీకృష్ణ పాత్రను ధరించి యాదర్శప్రాయముగ నభినయించెడివాఁడు. ఎనమండ్ర శీనయ్యగారు చిత్రనళీయములో నలుడుఁను, పాండవనాటకములలో కర్ణుఁడుపాత్రను బహుసామర్థ్యముతో నభినయించెడివారు. గోవిందరావు నాయుడు భీమునిపాత్రయు, బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు దన హరిశ్చంద్రనాటకములో నక్షత్రక పాత్రను ధరించి బాగుగ నొప్పించెడివారట. అప్పటికి ఎడవల్లి సూర్యనారాయణ చిన్నవాఁడై చిన్నచిన్న పాత్రములను ధరించుండెను. ఈ విధముగ రెండవదశలో నాటకప్రదర్శనమున గుంటూరును, నాటకరచనమున బళ్లారియు ప్రాధాన్యము వహించినవి. తిరుపతి వేంకటేశ్వరకవుల పాండవోద్యోగవిజయములను మొట్టమొదట ప్రదర్శింప మొదలుపెట్టినది గుంటూరు సెకండుకంపెనీవారనియే తోఁచుచున్నది.

1896 వ సం.మున గుంటూరు ఫస్టుకంపెనీ బందరుకు వచ్చి వడ్డాది వారి వేణీసంహారనాటకమును, వీరేశలింగముగారి శాకుంతలమును, కృష్ణమాచారులవారి సారంగధర చిత్రనళీయనాటకములను ప్రదర్శించి బందరువారికి పద్యము, పార్శీమట్లు పాడు విధానముతో నూతనాభినయరీతుల నలవడఁజేసిరి. రాజమహేంద్రవరము

బందరు



నుండి దినవహి కృష్ణమూర్తి యనునతఁడు బందరుకు వచ్చి గొడుగుపేట కంపెనీయగు ఛత్రపూర్ జగన్మోహన్ థియేటరువారికి వేణీసంహార నాటకప్రదర్శన విధానమును నేర్పెను. బందరులో ప్రాఁత నాటకకంపెనీలే కాక, రాయల్ థియేటరు, బాలభరత సంఘము మొదలైనవి బయలు దేరినవి. తిరుపతి వెంకటేశ్వరకవులు పాండవవిజయ నాటకమును వ్రాసిరి. ఈ కాలములో బుట్టయ్యపేట కంపెనీవారుగూడ చిత్రనళీయము, శాకుంతలాది నాటకములాడుచుండిరి. ఈ సమాజమున వెంపటి వెంకటేశ్వరులుగారు నలవేషమును, జోస్యుల శేషయ్యగారు దమయంతీ మొదలైన స్త్రీపాత్ర ధారణమును జేసి కడు సామర్థ్యముతో నటించెడివారు. ఇందు వంగల ఆంజనేయులు, లింగమూర్తిగార్లుగూడ నలుఁడు మొదలైన రాజపాత్రలను గొప్ప చాతుర్యముతో రంగస్థలమున నొప్పించెడివారు. వీరితోఁబాటు సుసర్ల రామచంద్రరావుగారు స్త్రీ పాత్రను ధరించెడివారు. గుంటూరు, బళ్లారి, నెల్లూరు నాటకసమాజముల వారాడు నాటకముల నన్నింటిని బందరు నేషనల్ థియేటరువారు ప్రదర్శించుచు నీయూరిసమాజములలో నిది పురోగామియై యున్నది. వీరికి స్వంతముగా నొక నాటకప్రదర్శనశాలగూడ కలదు.

కాకినాడలో సింగితం వెంకట్రావుగారు నాటకకళను పోషించుటకుఁ బూనికొనినారు. వీరు చాలా పరపతియు నార్థిక స్తోమతయు నున్నవారు. వీరికి దినవహి హనుమంతరావుగారు సాయముగ నుండిరి. వీరి నాటకసమాజములో వెదురుమూడి శేషగిరిరావుగారు ప్రధాన పురుషపాత్ర వహించి పేరు గణించిపెట్టినారు. వీరు తెలుగులోనే కాక హిందీభాషలోఁగూడ నాటకములాడెడివారఁట. హిందీలో పీష్వా నారాయణరావు, శివాజీ నాటకములను ప్రదర్శించెడి వారు. శేషగిరిరావుగారు కేవలము సమర్థులైన నటుఁడే కాక, కవియుఁ గూడనై యనేక నాటకములను నాంధ్ర హిందీ భాషలలో వ్రాసి, వాని నాడెడివారఁట. వీరు హిందీలో శివాజీ, పీష్వానారాయణరావువధ నాటకములను, తెలుఁగులో సుభద్రాపరిణయము, కన్యకావిజయము, సుయోధన ఘోషయాత్ర యను రూపకములను రచించిరఁట. వీరు పై

కాకినాడ

నాటకములనే కాక, కాళ్లకూరి సాంబశివరావుగారి రంగరాయకదన సమవకారమను బొబ్బిలి నాటకమును, వీరేశలింగముగారి శాకుంతలాది నాటకములను, వడ్డాదివారి వేణీసంహారమును, సుసర్ల యనంతరావుగారి పాండవాజ్ఞాతవాస నాటకములనుగూడ నాడెడివారఁట. వీరితోపాటు నటులలో వల్లూరి జగన్నాథరావుగారు, ముప్పిడి జగ్గరాజుగారు గలరు.

ముప్పిడి జగ్గరాజు

జగ్గరాజుగారి స్త్రీ పాత్రా విశేషము నిరుపమానము. వీరు తర్వాత విశాఖపట్నములోని ఆంధ్రా ఎమెచ్యూర్సు నాటకసమాజములో పార్థి నారాయణరావుగారి ప్రక్కను, రాజమహేంద్రవరములో మానేపల్లి కంపెనీయను నేషనల్ థియేటరులో నంబడపూడి కోటయ్యగారి ప్రక్కను, స్త్రీపాత్రలగు దమయంతీ, చంద్రమతి మొదలైన పతివ్రతపాత్రలను ధరించి యావదాంధ్ర దేశమునకు కీర్తి దెచ్చినారు. వీరి స్త్రీ పాత్రలో లావణ్యము, నాగరికత, పాతివ్రత్య లక్షణములు నొప్పి, చక్కని పాట, యభినయములతో రంగస్థలమునకు వన్నె పెట్టినారు. మహారాణి లక్షణములను వీరు చక్కగ ప్రదర్శింపఁగల్గెడివారు. రంగస్థలమున నున్నంతవఱకు వీరు పురుషులని సామాజికు లెవ్వరును నెంతమాత్రముఁ దలంచెడివారు గారు. అట్లు విగళిత వేద్యాంతరత్వమును గల్గింపఁగల్గిన స్త్రీ పాత్రధారణ మపూర్వము. ప్రస్తుత కాలములో స్త్రీలు స్త్రీ పాత్రను ధరించి చేయు నభినయములోఁగూడ జగ్గరాజుగారి స్త్రీ పాత్రాభినయమందలి యౌచిత్యముగాని, స్వాభావికత గాని, హృదయరంజకత్వముగాని యేమాత్రము లేకపోవుటయే కాక, వారి ననుకరింప నెంచుటకుఁగూడ సాధ్యముగా నట్లున్నది.

నర్సాపురము

1902వ సం.లో సాంగ్లీ హిందూ నాటకసమాజమను పేరితో నొకటి పునహానుండి వచ్చి నర్సాపురములో హిందీ నాటకములాడినది. దీనితో నీ యూరిలోఁగూడ నాటకప్రదర్శనాభిలాష గలిగినది. బుద్ధిరాజు బ్రహ్మానందము, బొమ్మకంటి కృష్ణమూర్తి మొదలైనవారు 'ఆర్యానంద హిందూ నాటకసమాజము' ను స్థాపించి పునహావారి పాకలోనే హిందీనాటకముల నాడినారు. తర్వాత బందరు నేషనల్ థియేటరుకుఁ జెందిన మొగిలిగిద్దల రామానుజరావుగారీ నాటక



సమాజమువారికి నాట్యశిక్ష నిచ్చినారు. పిమ్మట కృష్ణమూర్తిగారు నాయకవేషము వేయుచు వీరు శాకుంతల, హరిశ్చంద్ర, వేణీసంహారము మొదలైన తెలుఁగు నాటకాలనుగూడ సమర్థతతో ప్రదర్శించెడివారు.

ఏలూరు

1885 - 90ప్రాంతములలో వామనభట్ట జోషి యనునతఁడు పూనా నుండి వచ్చి యేలూరులో హిందీనాటకముల నాడినాఁడు. కంపెనీవారిలో గొన్ని యవాంతర కలహముల కారణముచే వామనభట్టు తనవారినుండి చీలిపోయి కొందఱి తెలుఁగువారిని కలుపుకొని నాటకములాడింప ప్రారంభించినాఁడు.

నర్సారావు పేట

1900 సం.లో 'విక్టోరియా మెమోరియల్ థియేట్రికల్ కంపెనీ' యను పేరితో నర్సారావుపేటలో నొక నాటకసమాజము నెలకొల్పఁబడి తర్వాత రిజిష్టరీకూడ చేసికొనఁబడినది. బందరు నేషనల్ థియేటరుకు చెందిన వంగల యాంజనేయులుగారీ సమాజములో ప్రధాన పురుషపాత్రను ధరించెడివారు. వీరు స్ఫురద్రూపులు. మనోహరముగా పాడి యభినయించెడివారు. వీరు బొబ్బిలి నాటకములలో వెంగళరావుపాత్రను గొప్పగా నభినయించెడిడివారు. ఈ కంపెనీలోనే తర్వాత బెల్లకొండ సుబ్బారావుగారు చేరి కృష్ణతులాభారము, పాండవోద్యోగ విజయములలో శ్రీకృష్ణ పాత్రను ధరించెడివారు. వీరు విగ్రహపుష్టి లేక నీరసముగా నున్నను పద్యములనేకము హాయిగా చదివెడివారు.

బెజవాడ

ఈ బెజవాడలో కాశీనాథుని వీరమల్లయ్యగారు కవులై లవకుశాది నాటకములను వ్రాసి వానినభినయించుటకు 'హిందూ థియేటర'ను దానిని స్థాపించి హరిశ్చంద్ర, బొబ్బిలి, తారాశశాంకవిజయము మొదలైన నాటకాల నాడెడివారు. ఈ నాటకసమాజములో కారుపర్తి నాగలింగం, సుబ్బయనాయుఁడుగారలుండి సముచిత రీతిగా నాటకములు ప్రదర్శించెడివారు. సుబ్బయనాయుఁడుగారు హరిశ్చంద్ర వేషమునకు మంచి పేరు సంపాదించిరి. ఈ కాలములో దాసు శ్రీరాములుగారు 1898వ సం.లో శాకుంతల నచ్చ తెలుఁగులో నాంధ్రీకరించి, తర్వాత మాళవికాగ్నిమిత్రము, నుత్తరరామచరిత, మహావీరచరిత,

మాలతీమాధవము, రత్నావళి, ముద్రారాక్షసము, జానకీపరిణయ నాటకములనుగూడ నాంధ్రీకరించినారు.

